ప్రజాశక్తి
శ్రీకాకుళం
సోమవారం
జనవరి - 1
2018
12 పేజీలు



చూస్తుండగానే
కాలం
కరిగిపోయింది
ఎన్నో జ్ఞాపకాలు...
ఇంకెన్నో
అనుభవాలు...
మరెన్నో మధురా
నుభూతులను
మిగులుస్తూ...
చరిత్ర గర్భంలో మరో
ఏడాది
కలిసిపోయింది...
చరిత్ర పుటలోకి
నూతన వత్సరం
వచ్చి చేరింది..
గతేడాది నేర్పిన
గుణపాఠాల
నుంచి మొదలు
పెట్టమంటూ...

నూతన సంవత్సర
శుభాకాంక్షలు



కార్డులు కొందరికే...



- దరఖాస్తులు 48,512
- కేటాయించిన తెల్ల రేషన్‌కార్డులు 22,166
- పల్స్ సర్వే ఆధారంగా మంజూరు
- రెండో తేదీ నుంచి 'జన్మభూమి'లో పంపిణీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో తెల్ల రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఆచరణకు నోచుకోవడం లేదు. జిల్లాలో తెల్ల రేషన్‌కార్డుల కోసం ఈనెల 25వ తేదీ వరకూ 48,512 కుటుంబాలు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం మాత్రం 22,166 రేషన్‌కార్డులను మంజూరు చేసింది. వీటిలో గతేడాది గడువు దాటిన తర్వాత దరఖాస్తు చేసి మంజూరు కాని వారు 3,649 మంది ఉన్నారు. మంజూరైన వాటిలో అత్యధికంగా శ్రీకాకుళంలో 1,895 కాగా, అత్యల్పంగా ఎల్ఎన్‌పేటలో 243 (మిగతా...4లో)


దుప్పట్లను పంపిణీ చేస్తున్న కలెక్టర్

నిర్వాసితుల త్యాగఫలమే 'వంశధార'

- కలెక్టర్ కె.ధనంజయరెడ్డి
- నిర్వాసితులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - కొత్తూరు

నిర్వాసితుల త్యాగఫలంగానే వంశధార ప్రాజెక్టు పూర్తవుతోందని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి అన్నారు. నిర్వాసితుల దయనీయ పరిస్థితులపై చలించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది వితరణగా అందించిన రూ.12.50 లక్షల విలువ గల ఐదు వేల దుప్పట్లను మెట్టూరు పునరావాస కాలనీలో నిర్వాసితులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6,672 నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయని చెప్పారు. పునరావాస కాలనీల్లో యుద్ధప్రాతిపదికన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఏవైనా సమస్యలుంటే, వాటినీ పరిష్కరిస్తామన్నారు. జన్మభూమి కార్యక్రమం అనంతరం ప్రతి వారం పునరావాస కాలనీలను పరిశీలిస్తామని వెల్లడించారు. ఉపాధి హామీ (మిగతా...4లో)





హిరమండలంలో
150 ఇళ్లు కూల్చివేత

'వంశధార' నిర్వాసిత గ్రామాల తరలింపు పూర్తి

(మెయిన్‌లో)



12 నుంచి నిరుద్యోగ భృతి

రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-కోటబొమ్మాళి

ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని హరిశ్చంద్రపురం పంచా యతీ వింజాంపాడు గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మంత్రి పాల్గొని మాట్లాడారు. జిల్లా అబివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా వంశధార రెండో దశ నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి అక్కడి గ్రామాలు ఖాళీ చేసి పనులు చేయించడం జరుగుతోందన్నారు. అలాగే జిల్లాలోని వంశదార, నాగావళిలను అనుసంధానం చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. మెళియాపుట్టి వద్ద ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. జిల్లాలో ఎక్కడా సాగునీరు అందడం లేదనే మాట రైతులు నుంచి రాకుండా 2019 నాటికి ప్రతి ఎకరానికీ ఖచ్చితంగా సాగునీరు అందిస్తామన్నారు. ప్రతి గ్రామానికీ పక్కా రోడ్లు నిర్మాణాలు, సంక్షేమ పథకాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కులాలు మతాలను అడ్డంగా పెట్టుకొని రాజకీయంగా చేసిన వారు ఎప్పుడూ రాణించరనీ, తెలంగాణాలో కెసిఆర్‌కు ఆ కులం కేవలం ఒక్క శాతం మాత్రమే ఉందనీ, ఎపిలో చంద్రబాబు కులం కేవలం మూడు శాతం ఉందని ఆయన గుర్తు చేశారు. అన్ని గ్రామాలను అభివృద్ధి చేశాననీ, ఈ సారి ఎన్నికల్లో తనకు ఓట్లు వేయకపోతే అటువైపు మరి చూడనన్నారు. రాష్ట్రంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 4 లక్షలా 40 వేలు రేషన్ కార్డులు కొత్తగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. టెక్కలి నియోజకవర్గానికి కొత్తగా రెండువేల పింఛన్లు మంజూరయ్యాయన్నారు. మరో 500 అదనంగా తెప్పించినట్లు మంత్రి తెలిపారు. రాష్టంలో ప్రతిపక్షం లేదని ప్రతిపక్ష పాత్ర కూడా ముఖ్యమంత్రి చంద్రబాబే పోషిస్తున్నారన్నారు. సమస్యలపై 1100 నెంబరుకు ఫోన్ చేసి మీ సమస్యలు చెబితే సమస్య పరిష్కారమవుతుందన్నారు. 2017 సంవత్సరం తన జీవితంలో రాజకీయంగా ఎంతో ఆనందం కలిగించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ హనుమంతు సింహాద్రినాయుడు, కో ఆపరేటివ్ డైరెక్టర్ బగాతి రామారావుతో పాటు 100 మంది గ్రామస్తులు టిడిపిలో చేరగా మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిపి తర్ర రామకృష్ణ, టిడిపి అధ్యక్షుడు బోయిన రమేష్, ఎఎంసి చైర్మెన్ వెలమల విజయలక్ష్మీ, సర్పంచ్ పూజారి శైలజాసత్యన్నారాయణ, టిడిపి నాయకులు కర్రి అప్పారావు,డోకి మోహనరావు, బోయిన గోవిందరాజులు, ఎంపిటిసి చింతాడ గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అర్ధాంతరంగా ఆగిన జమ్మిపేట రహదారి

జమ్మిపేట రహదారి నిర్మించేదెప్పుడు?

శంకుస్థాపన చేసి రెండేళ్లు

ప్రజాశక్తి-నందిగాం

మండలంలోని కల్లాడ పంచాయతీ పరిధిలోని జాంపేట రహదారి నిర్మాణం ఎప్పుడు జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో ఉంది. 2015 ఏప్రిల్‌న రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అయితే శంకుస్థాపన చేసి రెండేళ్లు దాటినా ఇంకా ఇక్కడ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఈ రహదారిని త్వరితగతిన పూర్తి చేసి గ్రామస్తులకు రహదారి కష్టాలను తీర్చనున్నట్లు మంత్రి అప్పుడు హామీనిచ్చారు. అయితే మంత్రి హామీ హామీగానే మిగిలింది. దీంతో రహదారిపై రాళ్లు తేలి ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఐటిడిఎ ప్రత్యేక నిధులతో ఈ రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టినప్పటికీ దాన్ని త్వరితగతిన చేపట్టాలన్న ధ్యాస కాంట్రాక్టర్లకు లేకపోవడం గ్రామస్తులను విస్మయం కలిగిస్తుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే రహదారి పనులను పూర్తిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



విద్యార్థుల నృత్య ప్రదర్శన

మార్పుతోనే విజయం సాధ్యం

ప్రజాశక్తి- టెక్కలి

ప్రతి విద్యార్థీ, వ్యక్తుల్లోనూ మార్పు చోటుచేసుకున్నప్పుడే విజయాన్ని సాధించగలరని వ్యక్తిత్వ వికాస నిపుణులు లమ్మత శ్రీనివాస్ అన్నారు. స్థానిక మథర్‌థెరీసా హైస్కూల్‌లో ఆదివారం న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కాలాన్ని సద్వినియోగం చేసుకునే క్రమంలో దినచర్యను పాటించాలన్నారు. దీని ద్వారా విద్యార్థుల్లో కాలం విలువతో పాటు చదువు పట్ల ఆసక్తి కూడా పెరుగుతోందన్నారు. నర్సింగపల్లి ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు దుంపా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగియుండాలన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కేరింతలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దువ్వాడ చంద్రమోహన్, ప్రధానోపాధ్యాయురాలు కె.గీత, అకడమిక్ సలహాదారులు సదాశివుని రవికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్చరీ, షూటింగ్ విభాగాల ఏర్పాటుకు ప్రణాళికలు

ప్రజాశక్తి-సీతంపేట

సీతంపేట ఎన్‌టిఆర్ జలవిహార్ వద్ద ఆర్చరీ, షూటింగ్ వంటి క్రీడలు ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పిఒ శివశంకర్ తెలిపారు. ఆదివారం ఎన్‌టిఆర్ జలవిహార్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలవిహార్‌ను పర్యాటక కేంద్రంతో పాటు క్రీడలకు అనువుగా ఉండేందుకు తయారు చేస్తామన్నారు. అనంతరం కొత్తూరు సిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడరోగులతో కొద్దిసేపు మాట్లాడారు. ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా చేస్తామన్నారు. కొత్తగా నియమితులైన వైద్యులు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈయనతో పాటు ఎఇ వీర్రాజు తదితరులున్నారు.



ఎన్‌టిఆర్ జలవిహార్‌ను పరిశీలిస్తున్న పిఒ

'జన్మభూమి' షెడ్యూల్ విడుదల

సారవకోట: వచ్చే నెల రెండో తేదీ నుంచి 11 వ తేదీ వరకు జన్మభూమి కార్యక్రమాన్ని మండలంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎ జగదీశ్వరరావు తెలిపారు. ఆదివారం ఎంపిడిఒ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. రెండున బుడితి, చీడిపూడి, అవలింగి, వెంకటాపురం, మూడున బైదిలాపురం, లక్ష్మీపురం, మాళువ, నౌతళ, నాలుగున వాండ్రాడ, చిన్నగుజ్జివాడ, కెజెపురం, మదనాపురం, ఐదున కూర్మనాధపురం, రామకృష్ణాపురం, కొమ్మసరియాపల్లి, గోవర్ధనపురం, ఆరున సారవకోట, క్యాలవలస, ఎనిమిదిన మహాసంగి, పెద్దలంబ, అన్నుపురం, గొర్రెబంద, తొమ్మిదిన కిడిమి, జమచక్రం, కుమ్మరిగుంట, పదిన తొగిరి, కిన్నెరవాడ, గుమ్మాపాడు11న చిన్నకిట్టాలపాడు, ధర్మలక్ష్మీపురం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.

పాతపట్నంలో పశువైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-సీతంపేట

పాతపట్నంలోని కోర్టు కూడలి వద్ద స్థానిక ఎమ్మెల్యే కలమట వెంకటరమణ నూతనంగా నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ఆదివారం ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మించిన ఈ వైద్యశాలను సక్రమంగా వినియోగిం చుకోవాలని అన్నారు. నూతనంగా ప్రభుత్వం ఇస్తున్న పశు యూనిట్లను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకాలను ప్రవేశపెట్టిన ఘనత టిడిపిదేనని అన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపిపి కొల్లశారద, తహశీల్దార్ పి.వేణుగోపాల్‌రావు, టిడిపి మండలాధ్యక్షుడు పైలలక్ష్మయ్య, కె.వీరభద్రరావు తదితరులు ఉన్నారు. అయితే ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలమట ఆవిష్కరించిన శిలాఫలకంపై భవనపు నిర్మాణ ఖర్చు వివరాలు లేకపోవడం విశేషం.



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కలమట వెంకటరమణ



మాట్లాడుతున్న ఎంపిపి సుందరమ్మ

'జన్మభూమి'ని విజయవంతం చేయండి

టెక్కలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జన్మభూమి-మా ఊరు గ్రామ సభలను విజయవంతం చేయాలని టెక్కలి ఎంపిపి మట్ట సుందరమ్మ, టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జన్మభూమి సభలను విజయవంతం చేయాలన్నారు. సమిష్టిగా, ఐక్యతతో సమావేశాల్లో ప్రజలంతా పాల్గొని, సమస్యలను తెలపాలన్నారు. కొత్తగా 536 పింఛన్లు టెక్కలి మండలానికి మంజూరయ్యాయన్నారు. కోటబొమ్మాళికి 542, నందిగాంలో 410, సంతబొమ్మాళికి 512 చొప్పున నూతనంగా మంజూరయ్యాయన్నారు. జన్మభూమి గ్రామసభల్లో వీటిని అందజేయనున్నామన్నారు.సమావేశంలో మండల ప్రత్యేక సలహాదారులు మట్ట పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.


సంఘటనా స్థలంలో విచారణ చేస్తున్న పోలీసులు

ఆటోను ఢీకొన్న తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్

ప్రజాశక్తి-మందస

మండలంలోని కుంటికోట సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం ఆటోను ఢీ కొంది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న పలాస మండలంలోని జయరామచంద్రాపురానికి చెందిన బద్రి పాపమ్మ, బద్రి బాలకృష్ణమ్మ, కె.బోనెమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. మందస మండలంలోని పింపిలి గ్రామం నుంచి జయరామచంద్రాపురానికి వెళ్తున్న ఆటో కుంటికోట జాతీయరహదారిపై ఒక్కసారిగా నిలుపుదల చేయడంతో వెనుక నుంచి వస్తున్న తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఢీ కొంది. వాహనంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

రిమ్స్‌లో ఇహెచ్ఎస్ సేవలు

25 అంశాల్లో ఆరోగ్యసంరక్షణ పథకం

శ్రీకాకుళం రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) జనరల్ ఆస్పత్రిలో ఇహెచ్ఎస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పింఛన్‌దారులకు 25 రకాల తీవ్ర వాధ్యులకు సేవలు ఉచితంగా అందిస్తున్నారు. రిమ్స్‌లోని మొదటి అంతస్తులో రూమ్ నంబర్ 13లో రోజూ మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ఓపి చూస్తారు.

1. హైపర్ టెన్షన్
2. హైపర్ థైరాయిడిజం
3. హైపో థైరాయిడిజం
4. రూమటోయిడ్ ఆర్థరైటిస్ – నడుం, కీళ్ల నొప్పులు
5. రుమాటిక్ ఫీవర్–14 ఏళ్లలోపు పిల్లలకు వచ్చే జ్వరం
6. కార్డియాక్ ఫెయిల్యూర్ – గుండె జబ్బులు
7. ఆస్టియో ఆర్థరైటిస్ – కీళ్ల నొప్పులు
8. గౌట్ ఆర్థరైటిస్ – కాలి వేళ్లు, చేతి వేళ్లు పొంగడం
9. సోరియాసిస్ – చర్మంపై మచ్చలు, చర్మ పొట్టురాలడం
10. క్రానిక్ హెపటైటిస్ – కాలేయ సంబంధిత వ్యాధి
11. సిరోసిస్ – కాలేయ సంబంధిత తీవ్ర వ్యాధి
12. బ్రాంకియల్ ఆస్తమా – ఉబ్బస
13. కన్వల్సివ్ డిజార్డర్ – ఫిట్స్
14. డెమిన్షియా – వృద్ధాప్యంలో జ్ఞాపక శక్తి తగ్గిపోవడం
15. సైకిసిస్, ఇతర మానసిక వ్యాధులు
16. వాస్క్యులర్ ఆక్టుసివ్ డిజార్డర్ – పక్షవాతం, మూర్ఛ
17. ఎస్ఎల్ఇ, ఇతర కణజాల వ్యాధులు – చర్మ వ్యాధులు
18. ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ – పేగు వ్యాధులు
19. హీమోలిటిక్ డిజార్డర్ – రక్తం గడ్డగట్టకపోవడం వంటివి
20. న్యూరోపతీస్ పెరిఫెరల్ న్యూర్స్ టైటిస్ – తిమ్మిర్లు
21. నెఫ్రాటిక్ సింద్రోమ్ – చిన్న పిల్లల్లో కిడ్నీ సమస్యలు
22. క్రానిక్ కిడ్నీ వ్యాధులు
23. పార్కిన్‌సన్ డిసీజ్ – ముఖంలో భావాలు లేకపోవడం
24. కరోనరీ ఆర్థరీ డిసీజ్ – వృద్ధాప్యంలో గుండె జబ్బులు
25. అరిత్‌మియాస్ – గుండె ఎక్కువ, తక్కువ కొట్టుకోవడం

సంప్రదించాల్సిన ఫోన్ నంబరు
8333814484 (వైద్య మిత్ర)


కేక్‌ను కట్ చేస్తున్న మేనేజర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి కార్యాలయంలో

న్యూ ఇయర్ వేడుకలు

శ్రీకాకుళం: ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎడిషన్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు కేక్‌ను కట్ చేసిన అనంతరం సిబ్బంది పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కుక్కల దాడిలో దూడ మృతి

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలో మెట్ట వీధికి చెందిన బోయిన ప్రసాదరావుకు సంబంధించిన దూడ కుక్కల దాడిలో మృతి చెందింది. ఆదివారం వేకువ జామున పశువుల పాకలో గేదెల మధ్యకు కుక్కలు చొరబడి దూడని గాయపరిచడంతో మృతి చెందింది. దూడ విలువ సుమారుగా రూ.5000 ఉంటుందని భాదితులు తెలిపారు. పంచాయతీలో ఇటీవల కాలంలో చాలా వరకూ మూగజీవాలు కుక్కల దాడిలో మృతి చెందుతున్నాయి.


ఎన్నికైన సిపిఎస్ జిల్లా నూతన కమిటీ

ఎపి సిపిఎస్ జిల్లా నూతన కమిటీ

శ్రీకాకుళం సిటీ : ఎపి సిపిఎస్ ఉద్యోగుల జిల్లా నూతన కమిటీని రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి యుగందర్ ప్రకటించారు. ఆదివారం స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో నిర్వహించిన జిల్లా సిపిఎస్ ఉద్యోగులు సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా గురుబెల్లి భాస్కరరావు, గౌరవ అధ్యక్షులుగా యు.కేశవరావు, ప్రధాన కార్యదర్శిగా చల్లా దుర్గాప్రసాద్, ఆర్థిక కార్యదర్శిగా జె.సంతోష్‌కుమార్, సహధ్యక్షులుగా రత్నకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పి.మురళీకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కె.మోహన్, ఉపాధ్యక్షులుగా కె.యర్రంనాయుడు, పి.తేజేశ్వరరావు, బి.గోవిందరావు, ఎ.తిరుమలరావు, బి.ఈశ్వరరావు, ఎ.లక్ష్మణరావు, సురేష్ పాత్రో కార్యదర్శులుగా ఎం.అమరనాథ్, వై.శంకర్, ఎన్.మహేష్, ఎస్.దాలిబందు, ఎస్.భరత్‌కుమార్, ఎం.నీలకంఠం, జి.సింహాచలం, కె.ప్రకాష్, పి.గౌరీశంకర్, ఎన్.కృష్ణారావును ఎన్నుకున్నారు.

మహిళా కార్యవర్గం

అధ్యక్షులుగా ఎ.అరుణకుమారి, ఉపాధ్యక్షులుగా డి.లక్ష్మీపార్వతి, పి.యశోద, కార్యదర్శిగా కె.షర్మిల, ఎన్.సుజాతను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుగందర్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు కోసం దశలు వారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటంలో భాగస్వామ్యమవుతామని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో నిర్వహించే పోరాటాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎంపికైన కార్యవర్గానికి ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర సహధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతు సాయిరాం, చల్లా శ్రీనివాసరావు, బమ్మిడి హరికృష్ణ, జగన్మోహనరావు, ఆర్.వేణుగోపాలరావు అభినందనలు తెలిపారు.


విశ్రాంత ఉద్యోగులతో త్రివిక్రమవర్మ

జీవితాన్ని ప్రశాంతంగా గడపాలి

శ్రీకాకుళం సిటీ : విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా, కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని ఎస్‌పి త్రివిక్రమవర్మ అన్నారు. ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉద్యోగ విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ నారాయణ, ఎ.కాళి, రేగిడి ఆమదాలవలస పోలీస్‌స్టేషన్ ఎఎస్ఐ గురుగుబెల్లి జయరాంను దుశ్శాలువతో సత్కరించి ప్రశంసాపత్రాన్ని, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో సిబ్బంది శుభకార్యాలకు కుటుంబసభ్యులతో హాజరైన సందర్భాలు తక్కువగా ఉంటాయన్నారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి రావాల్సిన ప్రయోజనాలను సత్వరమే వచ్చే విధంగా చూస్తామన్నారు. అనంతరం వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. డిఎస్‌సి ఎం.కష్ణమూర్తి నాయుడు, సిఐ పైడయ్య, ఎస్ఐలు ప్రసాద్, శ్రీరాములు, పోలీస్ అధికారులు సంఘం అధ్యక్షులు కె.అప్పన్న పాల్గొన్నారు.



రైళ్ల రాకపోకల వివరాలు

ఆమదాలవలస (శ్రీకాకుళం రోడ్) మీదుగా

అప్ రైళ్లు (విశాఖపట్నం వైపు)

రైలు వచ్చు రోజు	నెం.	పేరు	నుంచి	వరకు	రాక	పోక
ప్రతిరోజూ	18447	హీరాఖండ్	భువనేశ్వర్	జగదల్‌పూర్	1-02	1-04
ప్రతిరోజూ	18645	ఈస్టుకోస్టు(ఎక్స్‌ప్రెస్)	హౌరా	హైదరాబాద్	1-20	1-22
ప్రతిరోజూ	78531	పాసింజర్(డిఎంయు)	పలాస	విశాఖపట్నం	6-20	6-25
ప్రతిరోజూ	12863	ఎక్‌ప్రెస్	హౌరా	యశ్వంత్‌పూర్	8-13	8-15
ప్రతిరోజూ	58525	పాసింజర్	పలాస	విశాఖపట్నం	11-21	11-26
ప్రతిరోజూ	18463	ప్రశాంతి(ఎక్స్‌ప్రెస్)	భువనేశ్వర్	బెంగుళూర్	10-25	10-27
ప్రతిరోజూ	12839	మెయిల్	హౌరా	చెన్నయ్	11-35	11-37
ప్రతిరోజూ	18411	ఇంటర్‌సిటీ	భువనేశ్వర్	విశాఖపట్నం	12-33	12-35
ప్రతిరోజూ	17015	విశాఖ (ఎక్స్‌ప్రెస్)	భువనేశ్వర్	సికింద్రాబాద్	13-38	13-40
ప్రతిరోజూ	67293	పాసింజర్(ఇఎంయు)	పలాస	విశాఖపట్నం	14-13	14-18
ప్రతిరోజూ	12703	పలక్‌నామా(సూపర్‌పాస్ట్)	హౌరా	సికింద్రాబాద్	19-00	19-02
ప్రతిరోజూ	11020	కోణార్క్ (ఎక్‌ప్రెస్)	భువనేశ్వర్	ముంబాయి	20-10	20-12
ప్రతిరోజూ	58505	గుణుపూర్(పాసింజర్)	గుణుపూర్	విశాఖపట్నం	16-56	17-01
ప్రతిరోజూ	17479	జనతా(ఎక్స్‌ప్రెస్)	పూరీ	తిరుపతి	19-40	19-42
ఆదివారం	12845	యశ్వంత్‌పూర్	భువనేశ్వర్	యశ్వంత్‌పూర్	12-00	12-02
ఆదివారం	18401	ద్వారకా(ఎక్స్‌ప్రెస్)	పూరీ	ఓఖా	14-40	14-42
ఆదివారం	22871	తిరుపతి(ఎక్స్‌ప్రెస్)	భువనేశ్వర్	తిరుపతి	16-40	16-42
ఆదివారం	22859	చెన్నయ్‌ఎక్స్‌ప్రెస్	పూరీ	చెన్నయ్	23-32	23-34
ఆది, మంగళ బుధ, శుక్ర	18047	అమరావతి	హౌరా	వాస్కోడిగామా	10-40	10-42
సోమవారం	15906	కన్యాకుమారి(ఎక్స్‌ప్రెస్)	డిబ్రూగర్	కన్యాకుమారి	23-28	23-30
సోమ, బుధ	22642	త్రివేంద్రం(ఎక్స్‌ప్రెస్)	షాలీమార్	త్రివేంద్రం	12-00	12-02
సోమ, బుధ	12510	ఎక్స్‌ప్రెస్	గౌహతి	బెంగళూరు	13-00	13-02
సోమ,మంగళ శుక్ర	18508	హిరాకుడ్(ఎక్స్‌ప్రెస్)	నిజాముద్దీన్	విశాఖపట్నం	21-33	21-35
మంగళ	18515	టాటా ఎక్స్‌ప్రెస్	టాటా	విశాఖపట్నం	02-43	02-45
మంగళ	15228	ముఝూఫర్‌పూర్	ముఝూఫర్	యశ్వంత్‌పూర్	12-00	12-02
మంగళ,గురు శుక్ర, శని	12843	అహ్మదాబాద్(ఎక్స్‌ప్రెస్)	పూరీ	అహ్మదాబాద్	23-15	23-17
బుధవారం	22853	ఎక్‌ప్రెస్	షాలీమార్	విశాఖపట్నం	05-45	05-47
గురువారం	12660	గురుదేవ్(ఎక్స్‌ప్రెస్)	హౌరా	నాగర్‌కోయిల్	12-00	12-02
గురువారం	12516	త్రివేంద్రం(ఎక్స్‌ప్రెస్)	గౌహతి	త్రివేంద్రం	13-00	13-02
గురువారం	12830	చెన్నయ్‌ఎక్స్‌ప్రెస్	భువనేశ్వర్	చెన్నయ్	16-38	16-40
గురువారం	12773	ఎసి ఎక్‌ప్రెస్	షాలీఆర్	సికింద్రాబాద్	03-15	03-37
గురువారం	22809	పారాదీప్(ఎక్స్‌ప్రెస్)	పారాదీప్	విశాఖపట్నం	05-35	05-37
శుక్రవారం	22851	మంగళూర్ ఎక్స్‌ప్రెస్	సంత్రగచ్చి	మంగళూర్	02-43	02-45
శుక్ర, శని	22644	యర్నాకుళం ఎక్స్‌ప్రెస్	పాట్నా	యర్నాకుళం	12-00	12-02
శుక్రవారం	12514	ఎక్స్‌ప్రెస్	గౌహతి	సికింద్రాబాద్	13-00	13-02
శనివారం	22883	రగీబ్‌రథ్	పూరీ	బెంగుళూర్	20-22	20-24
శనివారం	12508	గౌహతి(ఎక్స్‌ప్రెస్)	గౌహతి	యర్నాకుళం	13-00	13-02
శనివారం	22879	తిరుపతి ఎక్స్‌ప్రెస్	భువనేశ్వర్	తిరుపతి	16-38	16-40
శనివారం	19454	గాంధీధాంఎక్స్‌ప్రెస్	పూరీ	గాంధీధాం	14-40	14-42

టడౌన్ రైళ్లు (పలాస వైపు వెళ్లేవి)

రైలు వచ్చు రోజు	నెం.	పేరు	నుంచి వరకు	రాక	పోక
ప్రతిరోజూ	18448	హీరాఖండ్	జగదల్‌పూర్-భువనేశ్వర్	01-50	01-52
ప్రతిరోజూ	18646	ఈస్టుకోస్టు(ఎక్స్‌ప్రెస్)	హైదరాబాద్-హౌరా	01-55	01-57
ప్రతిరోజూ	12704	పలక్‌నామా(సూపర్‌పాస్ట్)	సికింద్రాబాద్-హౌరా	05-45	05-47
ప్రతిరోజూ	17480	జనతా ఎక్స్‌ప్రెస్	తిరుపతి - పూరీ	07-46	07-51
ప్రతిరోజూ	17016	విశాఖ ఎక్స్‌ప్రెస్	సికింద్రాబాద్-భువనేశ్వర్	09-43	09-45
ప్రతిరోజూ	67294	పాసింజర్(ఇఎంయు)	విశాఖపట్నం-పలాస	10-32	11-00
ప్రతిరోజూ	58526	పాసింజర్	విశాఖపట్నం-పలాస	15-28	15-30
ప్రతిరోజూ	12840	మెయిల్(సూపర్‌పాస్ట్)	చెన్నయ్ - హౌరా	15-18	15-20
ప్రతిరోజూ	18464	ప్రశాంతి ఎక్స్‌ప్రెస్	బెంగుళూర్-భువనేశ్వర్	15-45	15-47
ప్రతిరోజూ	18412	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్	విశాఖపట్నం-భువనేశ్వర్	17-30	17-35
ప్రతిరోజూ	12864	ఎక్స్‌ప్రెస్	యశ్వంత్‌పూర్-హౌరా	18-07	18-09
ప్రతిరోజూ	78532	పాసింజర్(డిఎంయు)	విశాఖపట్నం-పలాస	21-57	22-02
ప్రతిరోజూ	11091	కోణార్క్ ఎక్స్‌ప్రెస్	ముంబాయి-భువనేశ్వర్	23-15	23-17
ప్రతిరోజూ	58506	గుణుపూర్(పాసింజర్)	విశాఖపట్నం-గుణుపూర్	08-00	08-05
ఆదివారం	12513	ఎక్స్‌ప్రెస్	సికింద్రాబాద్-గౌహతి	21-31	21-33
ఆదివారం	18516	టాటా ఎక్స్‌ప్రెస్	విశాఖపట్నం-టాటా	19-50	19-52
సోమవారం	22884	గరీభ్‌రథ్ ఎక్స్‌ప్రెస్	బెంగుళూర్-పూరీ	00-35	00-37
సోమ,శని	22641	ఎక్స్‌ప్రెస్	త్రివేంద్రం - షాలిమార్	01-08	01-10
సోమ,మంగళ బుధ, శని	12844	ఎక్స్‌ప్రెస్	అహ్మదాబాద్-పూరీ	02-55	02-52
సోమవారం	22880	ఎక్స్‌ప్రెస్	తిరుపతి - భువనేశ్వర్	04-18	02-57
సోమవారం	22852	మంగళూర్‌ఎక్స్‌ప్రెస్	మంగళూర్ - సత్రాగచ్చి	06-25	06-27
సోమ, బుధ	18048	అమరావతి ఎక్స్‌ప్రెస్	వాస్కోడిగామా-హౌరా	10-45	10-47
సోమవారం	12515	ఎక్స్‌ప్రెస్	త్రివేంద్రం - గౌహతి	21-31	21-33
సోమవారం	22810	పారాదీప్‌ఎక్స్‌ప్రెస్	విశాఖపట్నం-పారాదీప్	01-43	01-45
మంగళవారం	12659	గురుదేవ్ ఎక్స్‌ప్రెస్	నాగర్‌కోయిల్ -హౌరా	01-08	01-10
మంగళ,శుక్ర,శని	18507	హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్	విశాఖపట్నం-నిజాముద్దీన్	01-43	01-45
మంగళవారం	22872	ఎక్స్‌ప్రెస్	తిరుపతి-భువనేశ్వర్	04-18	04-20
మంగళవారం	22860	ఎక్స్‌ప్రెస్	చెన్నయ్-పూరీ	08-35	08-37
మంగళ,బుధ	22643	ఎక్స్‌ప్రెస్	యర్నాకుళం-పాట్నా	21-31	21-33
మంగళవానం	22643	ఎసి ఎక్స్‌ప్రెస్	సికింద్రాబాద్-షాలీమార్	19-50	19-52
బుధవారం	12846	ఎక్స్‌ప్రెస్	యశ్వంత్‌పూర్-భువనేశ్వర్	06-25	06-27
బుధవారం	22854	ఎక్స్‌ప్రెస్	విశాఖపట్నం-షాలీమార్	15-30	15-32
గురువారం	12507	గౌహతి ఎక్స్‌ప్రెస్	యర్నాకుళం-గౌహతి	01-08	01-10
గురువారం	12897	సూపర్‌ఫాస్ట్	పాండిచ్చేరి-భువనేశ్వర్	13-52	13-54
గురు, శుక్ర,శని	12509	గౌహతి ఎక్స్‌ప్రెస్	యర్నాకుళం-గౌహతి	21-31	21-33
శుక్రవారం	15227	యుఝూఫర్‌పూర్	యశ్వంత్‌పూర్-ముఝూఫర్‌పూర్	01-08	01-10
శుక్రవారం	18402	ద్వారకా ఎక్స్‌ప్రెస్	ఓఖా - పూరీ	04-18	04-20
శుక్రవారం	19453	గాంధీధాంఎక్స్‌ప్రెస్	గాంధీధాం-పూరీ	13-43	13-45
శనివారం	15905	కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్	కన్యాకుమారి-డిబ్రూగర్	02-30	02-32
శనివారం	12829	ఎక్స్‌ప్రెస్	చెన్నయ్-భువనేశ్వర్	12-43	12-45


మాట్లాడుతున్న పురుషోత్తంనాయుడు

పెన్షన్ సాధన సమితి
స్టీరింగ్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-శ్రీకాకుళం సిటీ

పెన్షన్ సాధన సమితి జిల్లా స్టీరింగ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సిపిఎస్ ఉద్యోగుల పెన్షన్ సాధన సమితి సమావేశం నగరంలోని ఎన్‌జిఒ హోమ్‌లో జిల్లా జెఎసి అధ్యక్షులు హనుమంతు సాయిరాం అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. కమిటీ కన్వీనర్‌గా హనుమంతు సాయిరాం, సభ్యులుగా చౌదరి రవీంద్ర (యుటిఎఫ్), కె.భానుమూర్తి (ఎపిటిఎఫ్257), పి.రాజశేఖర్(ఎపిటిఎఫ్), టి.చలపతిరావు (ఎపిటిఎఫ్ 1938), పి.ప్రభాకర(ఎస్‌టియు), కె.అప్పలరాజు (డిటిఎఫ్), పి.దాలినాయుడు (హెచ్ఎంఎ), జి.రాజు తదితరులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్‌జిఒ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు మాట్లాడుతూ జెఎసి తరుపున ఏర్పాటైన స్టీరింగ్ కమిటీ ద్వారా సిపిఎస్ రద్దుకు ఐక్య ఉద్యమం అవసరమని గుర్తించి పెన్షన్ సాధన సమితిని ఏర్పాటు చేయడమైందన్నారు. ఈనెల 9న అన్ని తాలుకా కేంద్రాల్లో ధర్నాలు, ఫిబ్రవరి 10న కలెక్టరేట్ వద్ద ధర్నా, మార్చిలో చలో అసెంబ్లీని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసి ప్రభుత్వానికి హెచ్చరిక పంపించాలన్నారు.

సిఐటియు మద్దతు

పెన్షన్ సాధన సమితి నిర్వహించే సిపిఎస్ ఉద్యమానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసు ప్రకటించారు. రాజకీయ పార్టీల విధానాలు మారి, పార్టీల అజెండాలో సిపిఎస్ రద్దు చేర్చే వరకూ పోరాటం చేయాలన్నారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆర్.మోహనరావు, అప్పారావు తదితరలు పాల్గొన్నారు.

జూన్‌లోగా 'ఆఫ్‌షోర్'కు నీరు

- మార్చి నాటికి 'వంశధార' పూర్తి
- అభివృద్ధిలో నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిది
- ఆడంబర ఖర్చులు బదులు నిర్వాసితులకు అండగా నిలవండి
- ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఈ ఏడాది మార్చి నాటికి వంశధార ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ నాటికి ఆఫ్‌షోర్ ప్రాజెక్టులోకి నీరు చేరుతుందని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టుల పూర్తితో రెండు పంటలకు సాగునీరంది, జిల్లా సస్యశ్యామలమవుతుందన్నారు. నగరంలోని ప్రజాసదన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు భూములిచ్చి అభివృద్ధిలో భాగస్వాములైన నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించుకుంటున్న వారంతా ఖర్చులు తగ్గించుకుని, ఆ మొత్తాలతో నిర్వాసిత ప్రాంతాల్లో అవసరాలు తీర్చాలని పిలుపునిచ్చారు. గతేడాది జిల్లాలో అనేక విజయాలను సాధించామని చెప్పారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలసికట్టుగా పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. నాలుగేళ్లలో పార్లమెంట్ అభివృద్ధి నిధుల నుంచి రూ.23 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ప్రధానంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సిమెంటు రహదారుల నిర్మాణానికి పెద్దపీట వేశామన్నారు. చంద్రన్నబాట కార్యక్రమంలో ఉపాధి నిధులకు కన్వర్‌జెన్సీ నిధుల కింద రూ.17 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 140 బస్‌షెల్టర్లను నిర్మించామన్నారు. మౌలిక వసతుల కల్పనకు పునరావాస కాలనీలలకు రూ.10 లక్షల వంతున కేటాయించినట్లు చెప్పారు. గ్రంథాలయాల అభివృద్ధి, విద్యుద్దీకరణ, సామాజిక భవనాల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు.

కరకట్టల నిర్మాణానికి ప్రభుత్వం రూ.1100 కోట్లు కేటాయించిందని, ఆఫ్‌షోర్‌కు రూ.463 కోట్లు కేటాయించడం వల్ల శాశ్వత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నదుల అనుసంధానంతో పాటు నేరడి బ్యారేజీ నిర్మాణం పూర్తి చేయడానికి అవాంతరాలను అధిగమించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

పార్లమెంట్‌లో 17సార్లు మాట్లాడా...

జిల్లా నుంచి పార్లమెంటులో అడుగుపెట్టిన తర్వాత అనేక సమస్యలపై మాట్లాడేందుకు అవకాశం లభించిందన్నారు. గతేడాది మూడుసార్లు సమావేశాలు నిర్వహిస్తే 17 సార్లు మాట్లాడానని చెప్పారు. ఉద్దానం కిడ్నీ వ్యాధులపై, తుపాను సహాయక చర్యలపైనా మాట్లాడే అవకాశం దక్కిందన్నారు.

రూ.1800 కోట్లతో జాతీయ రహదారి అభివృద్ధి

జిల్లాలో గతంలో చతుర్భుజి కింద నిర్మించిన జాతీయ రహదారిని రణస్థలం మండలం పైడిభీమవరం నుంచి నరసన్నపేట మండలం జమ్ము వరకు విస్తరించడానికి రూ.1200 కోట్లు, జమ్ము నుంచి ఇచ్ఛాపురం వరకు కట్టడాల ఆధునికీకరణకు రూ.600 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు చౌదరి నారాయణమూర్తి, ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, గార మూర్తి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు

ప్రజాశక్తి - టెక్కలి

స్థానిక మదర్‌థెరిసా హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.గీత ఆదివారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ జూడోలో టి.వినోద్ రజితం సాధించి, ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. లగోరిలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పి.సంధ్యారాణి ప్రతిభ కనబర్చి, జాతీయస్థాయికి ఎంపికైందన్నారు. జూడోలో జి.రవిరెడ్డి, ఫ్లోర్‌బాల్‌లో కె.వినీషా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చారని చెప్పారు. టెన్నిస్, క్రికెట్‌లో జె.అవినాష్, సాయికుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. వీరిని పాఠశాల ఆవరణలో డైరెక్టర్ దువ్వాడ చంద్రమోహన్, అకడమిక్ సలహాదారులు సదాశివుని రవికుమార్, కోచ్ జగదీష్, రాము తదితరులు అభినందించారు.

నిర్వాసితుల త్యాగఫలమే 'వంశధార'

పథకం ద్వారా పనులు కల్పించేందుకు, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తక్షణం అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులను పునరావాస కాలనీలకు పంపించామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వాటన్నింటినీ పరిష్కరిస్తామని కలెక్టర్ హామీనిచ్చారు. దుప్పట్ల పంపిణీలో భాగస్వాములైన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధరబాబు మాట్లాడుతూ 2002లో ప్రారంభమైన ప్రాజెక్టు ఇప్పటికి ఒక స్థితికి చేరిందని, ఇందుకు నిర్వాసితుల సహకారమే కారణమన్నారు. పునరావాస కాలనీల్లో రూ.10.54 కోట్లతో 155 పనులను చేపడుతున్నామని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, గృహాల మంజూరు వంటి వాటికి మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నామని తెలిపారు. దుప్పట్లు పంపిణీ చేసిన అధికారులు, ఉద్యోగులకు ఎమ్మెల్యే కలమట వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు.


దుప్పట్లను పంపిణీ చేస్తున్న జిల్లా ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే కలమట

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమంలో పాలకొండ ఆర్‌డిఒ ఆర్.గున్నయ్య, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి ఎస్.తిరుపతిరావు, వ్యవసాయశాఖ జెడి జి.రామారావు, ఎంపిడిఒ రాజేశ్వరరావు, తహశీల్దార్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

కార్డులు కొందరికే...

కుటుంబాలకు కార్డులు మంజూరయ్యాయి. పల్స్ సర్వే డేటాతో అనుసంధానం చేసి కార్డులను మంజూరు చేయడంపై స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.

గతేడాది జన్మభూమి కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా వచ్చిన 1.02 లక్షల దరఖాస్తులకు 62 వేల తెల్ల రేషన్‌కార్డులను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో 27 వేల కార్డులు మనుగడలో లేకుండా పోయాయి. మిగతా 35 వేల కార్డులకు రేషన్ సరుకులు, గుర్తింపు కార్డులు, నివాస, ఆదాయ ధ్రువపత్రాలుగా ఉపయోగపడ్డాయి. ఎన్‌టిఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ)కు మాత్రం తిరస్కరణకు గురయ్యాయి. ఈ ఏడాది జన్మభూమిలో 50,123 మంది రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా, 26,526 మాత్రమే మంజూరు చేశారు.

వీటిలో 30 శాతం కార్డులకు ఫిబ్రవరి నుంచి రేషన్ సరుకులు నిలుపుదల చేశారు. మంజూరైన కార్డులు ఇన్‌యాక్టివ్ పేరుతో పక్కకు తప్పించారు. ప్రస్తుతం జన్మభూమి కార్డులకు అదే పరిస్థితి కొనసాగుతోంది. రానున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పంపిణీ చేసే తెల్ల రేషన్‌కార్డుల్లో ఎన్ని మనుగడలో ఉంటాయో ఫిబ్రవరికి లెక్క తేలనుంది. మరికొన్ని కొత్త కార్డులు వస్తాయని ప్రజాప్రతినిధులు చెప్తుండగా, అది సాధ్యం కాదని పౌరసరఫరాలశాఖ అధికారులు చెప్తున్నారు. ఏడాదిగా కొత్త కార్డులు మంజూరు చేయని ప్రభుత్వం, వచ్చిన దరఖాస్తుల్లో 50 శాతం దరఖాస్తులకే జారీ చేసేలా చర్యలు తీసుకుంది.

మండలాల వారీగా మంజూరైన తెల్ల రేషన్‌కార్డుల వివరాలు

టెక్కలి డివిజన్

ఇచ్ఛాపురం 982, కవిటి 642, కంచిలి 495, సోంపేట 783, మందస 371, పలాస 685, వజ్రపుకొత్తూరు 604, టెక్కలి 553, నందిగాం 756, కోటబొమ్మాళి 925, సంతబొమ్మాళి 645, జలుమూరు 652

శ్రీకాకుళం డివిజన్

నరసన్నపేట 425, పోలాకి 360, శ్రీకాకుళం 1895, గార 685, ఎచ్చెర్ల 750, రణస్థలం 850, లావేరు 526, పొందూరు 623, జి.సిగడాం 361, ఆమదాలవలస 438, బూర్జ 264, సరుబుజ్జిలి 258, ఎల్ఎన్‌పేట 243

పాలకొండ డివిజన్

రాజాం 923, వంగర 324, సంతకవిటి 456, రేగిడి 684, పాలకొండ 492, వీరఘట్టం 375, సీతంపేట 275, కొత్తూరు 310, భామిని 405, హిరమండలం 270, పాతపట్నం 898, మెళియాపుట్టి 572, సారవకోట 591.

ఇంకెన్నాళ్లీ కష్టాలు!



అర్ధాంతరంగా నిలిచిన హాస్టల్ భవనం



ఇబ్బందులు పడుతూ వెళ్తున్న విద్యార్థులు

- అర్ధాంతరంగా నిలిచిన హాస్టల్ భవనం
- బాలికలకు తప్పనిపాట్లు

ప్రజాశక్తి-బూర్జ

ఆమదాలవలస నియోజకవర్గంలో బూర్జ మండలంలోని ఓవీపేట, పొందూరు మండలం వావిలపల్లిపేట గ్రామాల్లో ఉన్న ఎపి మోడల్‌స్కూల్ (ఆదర్శపాఠశాల)లో చదువుకుంటున్న విద్యార్థులు ఆ పాఠశాలలకు చేరుకునేందుకు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ముఖ్యంగా బాలికలు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ఈ పాఠశాలలో చదువుకుంటున్న బాలికల కోసం హాస్టల్ సౌకర్యం ఉందని ఇంటికి వెళ్లాల్సిన అవసరం లేదని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రకటనలు గుప్పించారు. దీంతో అనేక మంది బాలికలు ప్రైవేట్ పాఠశాలల నుంచి టిసిలు తీసుకుని వచ్చి ఇక్కడ చేరారు. నేటికి మూడేళ్లు గడిచినా ప్రభుత్వం స్పందించలేదు. ఎటువంటి హాస్టల్ సౌకర్యం కల్పించలేదు సరికదా విద్యార్థుల రాకపోకల కోసం కనీసం బస్సు, వ్యాన్ వంటి సదుపాయం కూడా కల్పించలేదు. దీంతో బాలికలు సైకిళ్లు, నడిచి, ఆటోలు, ట్రక్కర్లు వంటి ప్రైవేట్ వాహనాల్లో పాఠశాలలకు హాజరు కావాల్సిన దుస్థితి నెలకొంది. ఆటోలు, ట్రక్కర్లు కిక్కిరిసిన జనంతో రావడం, అతివేగంగా ప్రయాణించడంతో ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. విద్యార్థులకు భద్రత కరువైంది. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. పిల్లలు ఇంటికి చేరే వరకు తల్లిదండ్రులు వేచిచూడాల్సి వస్తుంది.

గడువు ముగిసినా ప్రారంభంకాని హాస్టల్...

మోడల్ స్కూల్ హాస్టల్ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.కోటి 50 లక్షలు మంజూరు చేసింది. ఈ నిర్మాణ పనులు ఎపిడబ్ల్యుఐసి చేపట్టారు. విశాఖకు చెందిన సూర్యప్రకాష్ కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నిర్మాణ పనులు జూన్ నెల 31వ తేదీకి పూర్తి చేయాల్సి ఉంది. దీనిగడువు ముగిసినప్పటికీ ఈ భవనం ఇంకా నిర్మాణదశలోనే ఉంది. విద్యుదీకరణ తలుపులు, మరుగుదొడ్లు, ఫ్లోరింగ్ వంటి అనేక పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరంలో పూర్తిచేసే పరిస్థితి కనిపించడం లేదు. జూలై నెల 3వ తేదీన మోడల్ స్కూల్ హాస్టల్ భవన నిర్మాణ పనులను అప్పటి జిల్లా కలెక్టర్ లక్ష్మీనర్సింహం పరిశీలించారు. త్వరితగతిన పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. అయినా ఫలితం లేకపోయింది.

విద్యార్థులకు ఇబ్బంది తప్పడం లేదు

భవన నిర్మాణ పనులు, బాలబాలికల రాకపోకల విషయంపై ప్రిన్సిపల్ డేనియల్ వద్ద ప్రజాశక్తి ప్రస్తావించగా విద్యార్థులు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమేనని తెలిపారు. అయితే భవన నిర్మాణ పనులు తమ చేతిలో లేదన్నారు. 100 మంది బాలికలు నివాసం కోసం ఈ హాస్టల్ ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇటీవల కలెక్టర్ కార్యాలయంలో కమిషనర్‌తో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారని తెలిపారు. ఈ భవన నిర్మాణాలు పూర్తిచేసిన తరువాత మాత్రమే విద్యార్థులను హాస్టల్‌కు పంపించాలన్నారు.

హాస్టల్ ఉందని జాయిన్ అయ్యాం



హాస్టల్ భవన నిర్మాణాలు త్వరలోనే పూర్తవుతాయని చెప్పడంతో ఇక్కడ జాయిన్ అయ్యాం. ఏడాది గడిచింది. హాస్టల్ భవనం నిర్మాణం పూర్తికాలేదు. విద్యాబోధన బాగుందని కష్టపడి వస్తున్నాం.

- కొత్తకోట మాధవి, 9వ తరగతి

పూర్వపు చదువులు గుర్తు చేస్తున్నారు



పూర్వపు రోజుల్లో పల్లెల్లో పాఠశాలలు లేక ప్రాథమిక చదువుల కోసం కూడా కొన్ని కిలోమీటర్లు నడిచి వెళ్లేవారమని మా తాతలు చెబుతుండేవారు. ఇప్పుడు పెద్దతేడా ఏమీలేదు. నానా అవస్థలు పడుతూ వెళు్తన్నాం. హాస్టల్ భవనం పనులు వెంటనే పూర్తి చేయాలి.

- జావాపు ధనలక్ష్మి, 10వ తరగతి



దుప్పట్లు పంపిణీ చేస్తున్న బాబ్జీరావు

నిర్వాసితులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఆమదాలవలస

జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గాజులకొల్లివలస గ్రామం వద్ద వంశధార నిర్వాసితులు 200 కుటుంబాలకు 400 దుప్పట్లు, చిన్న జొన్నవలస గ్రామంలో ఉన్న 20 కుటుంబాలకు 40 దుప్పట్లు ఆదివారం తహశీల్దార్ ఎస్.బాబ్జీరావు పంపిణీ చేశారు. నేడు నిర్వహించే వేడుకల్లో ఎటువంటి బహుమతులు తీసుకురావద్దని కలెక్టర్ చెప్పడంతో వాటి స్థానంలో ఈ దుప్పట్లు సమకూర్చినట్లు బాబ్జీరావు తెలిపారు. జిల్లాలో గల వంశధార, కొవ్వాడ, ఆఫ్‌షోర్ నిర్వాసితులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిటి రమేష్‌బాబు, ఆర్ఐ పుష్పలత, విఆర్‌ఒలు శ్యామ్, రమణ, పట్టాభి, కృష్ణ, అప్పారావు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

మానసిక ప్రశాంతత అవసరం

ప్రజాశక్తి-ఆమదాలవలస

విద్యార్థులకు మానసిక ప్రశాంతత అవసరమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనలు తిలకించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ సెలవు దినాల్లో కుటుంబాలతో కలిసి ఉండే కార్యక్రమాల్లో పాల్గొంటే ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు.

ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనుటవల్ల కొత్తవారు పరిచయమవుతారని, కొత్త విషయాలు తెలుసుకోవచ్చని తెలిపారు. చదువుతో పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అటువంటి సందర్భాల్లో చిన్నారుల్లో మానసిక ఒత్తిడి తగ్గించడానికి ప్రభుత్వం ఆనంద ఆదివారాలు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఇటువంటి వాటిలో చిన్నారులు పాల్గొనేలా వారి తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. పిల్లలకు చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనేలా చొరవచూపాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ బి.రాము, పట్టణ పార్టీ అధ్యక్షులు బి.గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షులు బి.సునీత, కౌన్సిలర్లు గుడ్ల రాజ్యలక్ష్మి, బి.లక్ష్మణరావు, మేనేజర్ శ్రీనివాసరావు, రెడ్డి రాంబాబు, బి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న తమ్మినేని గీత



మురళీమోహనరావును సత్కరిస్తున్న ఫోరం సభ్యులు

సిటిజన్ ఫోరం అధ్యక్షునిగా

మురళీమోహనరావు

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

సిటిజన్ ఫోరం అధ్యక్షునిగా ఎరుకోల మురళీమోహనరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నగరంలోని నాగావళి హోటల్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. సమావేశానికి పూర్వపు అధ్యక్షులు బరాటం కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఎన్నికల పర్యవేక్షకునిగా నటుకుల మోహన్ వ్యవహరించారు. నూతన అధ్యక్షునిగా ఎనికైన మురళీమోహనరావు మాట్లాడుతూ సమాజంలోని ప్రధాన సమస్యలను పరిగణలోకి తీసుకొని సభ్యులు, ప్రజల సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

ప్రధాన కార్యదర్శిగా పంచాది పాపారావు, కోశాధికారిగా నటుకుల మోహన్, కార్యదర్శిగా గొలివి నర్సునాయుడు, కార్యవర్గ సభ్యులుగా శంకరనారాయణ, ఎ.ఆదినారాయణమూర్తి, పొందూరు అప్పారావు, అప్పలనాయుడు, ప్రొఫెసర్ విష్ణుమూర్తి, ఎవిటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వెండి ఆభరణాలు వితరణ

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంలో నిత్య సేవకు వినియోగించేందుకు నగరంలోని వైశ్యరాజు తిరుమలరాజు కుటుంబసభ్యులు 2.450 కిలోల వెండితో తయారు చేసిన ఆభరణాలను వితరణ అందించారు. ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, కార్యనిర్వహణాధికారి వి.శ్యామలాదేవిలను ఆలయంలో కలిసి వీటిని అందజేశారు.



ఆభరణాలు అందజేస్తున్న వైశ్యరాజు తిరుమలరాజు

ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలి



మాట్లాడుతున్న తమ్మినేని అన్నంనాయుడు

ప్రజాశక్తి-ఆమదాలవలస

చక్కెర పరిశ్రమను తెరిపించి ప్రభుత్వ విప్ కూన రవికుమార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లోక్‌సత్తా నియోజకవర్గ ఇన్‌ఛార్జి తమ్మినేని అన్నంనాయుడు అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోర్టు తీర్పు రైతులకు అనుగుణంగా వస్తే చక్కెర పరిశ్రమ సహకార రంగంలో తెరిపిస్తామని ప్రభుత్వ విప్ రవికుమార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు మూడున్నరేళ్లు గడిచిందని గుర్తుచేశారు. ఫ్యాక్టరీని ఎపిఐఐసికి అప్పగించినప్పుడు స్థానిక, జిల్లా నాయకుల్లో ఎటువంటి చలనం లేదన్నారు. విప్ రవికుమార్ ఫ్యాక్టరీని తెరిపించి జిల్లాలో ఉన్న 16 మండలాల రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మాటతప్పితే నియోజకవర్గ ప్రజలు క్షమించరని, తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఆయనతోపాటు న్యాయవాది త్రినాథరావు, బి.హరీష్ ఉన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీకాకుళం
సోమవారం
1-1-2018

సంబరాల్లో జిల్లా ప్రజలు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలకు జిల్లా ప్రజలు సన్నద్ధమయ్యారు. 2017 తీపిజ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సంబరాలు చేసుకొని వీడ్కోలు పలికారు. 2018 నూతన సంవత్సరానికి అన్ని వయస్సుల వారు ఘనంగా స్వాగతం పలుకుతూ సంబరాల్లో మునిగి తేలారు. స్నేహితులకు శుభాకాంక్షలు, బంధువులకు ఆత్మీయ పలకరింపులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు బొకేలు, పుష్పగుచ్ఛాలు అందిస్తూ ఆంగ్ల నూతన సంవత్సరాన్ని జరుపు కుంటున్నారు. వాకిళ్లలో రంగవల్లికలతో అలంకరించి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. కేక్‌లను కట్ చేసి, మిఠాయిలు పంచుకొని యువత సంబరాలు జరుపుకున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని ప్రధాన పట్టణాల్లో బొకేలు, పుష్పగుచ్ఛాలు, పండ్లు, కేక్‌లు, మిఠాయి విక్రయాల కోసం వ్యాపారులు ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేశారు.


అమ్మకానికి ఉంచిన పండ్లు


శ్రీకాకుళంలో బొకేలు విక్రయిస్తున్న వ్యాపారి


అమ్మకానికి ఉంచిన రంగులు


విక్రయానికి సిద్ధంగా ఉన్న పుష్పగుచ్ఛాలు



కొత్త సంవత్సరం... కొంగొత్త ఆలోచనలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం



న్యూ ఇయర్ అనగానే చాలు... మనసులో ఏదో తీయని అనుభూతి, ఆనందం. పాత జ్ఞాపకాలను పక్కన పెట్టి కొత్త కొత్త ఆలోచనలకు ఆహ్వానం పలికే రోజు. ఆ రోజు ఉదయాన్నే ప్రతిఒక్కరూ ఒకరికొకరు గ్రీటింగ్స్‌తోనూ, పూల బొకేలతోనూ, సెల్‌ఫోన్ల ద్వారానూ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటారు. కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారు. ఇంతకు ముందు ఏ పట్టణాల్లోనో, సిటీల్లోనో జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు ప్రతీ చిన్న గ్రామంలోనూ నిర్వహిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకలను జాతి, కుల, మతాలకు అతీతంగా జరుపుకుంటారు. అందుకనే ఈ పండుగకు ఇంతటి ప్రాముఖ్యత లభించింది. మరి ఇంతకీ ఈ పండుగ ఎలా వచ్చిందంటే....

నూతన సంవత్సర ఉత్సవాలకు నాలుగు వేల ఏళ్ల చరిత్ర ఉంది. బాబిలోనియన్ల కాలం నుంచి ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. జనవరి ఒకటో తేదీని కొత్త ఏడాది ప్రారంభంగా భావిస్తూ జూలియస్ సీజర్ కాలం నుంచే మొదలైందని చరిత్ర చెబుతోంది. క్రీ.శ 46వ సంవత్సరంలో సీజర్ లిఖిత పూర్వకంగా క్యాలెండర్‌ను తయారు చేశాడు. అయితే పూర్వం నుంచి రెండు క్యాలెండర్లు ప్రాచుర్యంలో ఉండేవి. ఒకటి సోలార్ క్యాలెండర్, రెండోది ల్యూనార్ క్యాలెండర్. జూలియస్ తయారు చేసిన సోలార్ క్యాలెండర్ ఆధారంగానే ప్రస్తుతం జనవరి ఒకటో తేదీ కొత్త సంవత్సర ప్రారంభ దినంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంతకు ముందు కాలంలో కొత్త ఏడాది ఉత్సవాలను డిసెంబరు 25వ తేదీన జరుపుకోవడం మొదలు పెట్టారు. తర్వాత క్యాలెండర్‌ను పోప్ 13వ గ్రెగరీ తిరగరాయించారు. గ్రెగరీ ఆదేశాల మేరకు ఆలోసియస్ లిలియస్ అందరికీ ఆమోదయోగ్యంగా కొత్త క్యాలెండర్‌ను రూపొందించారు. సీజర్ క్యాలెండర్‌కు ఆయన సవరణలు చేసి సంవత్సరానికి 365 రోజులుగా, 12 నెలలు, 52 వారాలు... అదనంగా ఒక రోజు (లీప్ ఇయర్)గా నామకరణం చేశారు. దీని ప్రకారంగానే యావత్ ప్రపంచం జనవరి ఒకటో తేదీన కొత్త సంవత్సర వేడుకలను నిర్వహించుకుంటోంది. ఈ ఉత్సవాలను బ్రెజిల్, ఆస్ట్రేలియాలో అత్యంత వైభవంగా జరుపుకుంటారు.నెలల పేర్లు ఎలా వచ్చాయంటే రోమన్ల దేవుడు జీనస్ పేరు మీద జనవరి, రోమన్ల పండుగ ఫెబ్రువా నుంచి ఫిబ్రవరి, గ్రీకులు ధైర్యం కోసం పూజించే మార్స్ నుంచి మార్చి, అందాల గ్రీకు దేవత అప్రోడైట్ పేరు వల్ల ఏప్రిల్, జూలియస్ సీజర్ పేరు మీద జులై, గ్రెగరీ క్యాలెండర్‌కు పేరు తెచ్చిన ఆగస్టీన్ పేరు మీద ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల పేర్లు రోమన్ క్యాలెండర్ నుంచి నేరుగా తీసుకున్నారు. ప్రస్తుతం మనం అనుసరిస్తున్న క్యాలెండర్ 16వ శతాబ్దంలో ఫ్రాన్స్‌లో తయారైందని, 1564లో జనవరి ఒకటో తేదీ నుంచి కొత్త సంవత్సరం కావాలని ఆ దేశ ప్రభువు చార్లెస్ ఆదేశించాడని చరిత్ర చెబుతోంది. అంతే అప్పటి నుంచి ఆ దేశంలో జనవరి ఒకటో తేదీన కొత్త సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్నారు. అది క్రమేపీ పక్క దేశాలకు వ్యాప్తి చెంది రాను రాను ప్రపంచమంతటా అదే రోజున కొత్త సంవత్సర వేడుకలను నిర్వహించుకుంటున్నారు.

స్వచ్ఛ గ్రామాలకు పెద్దపీట

- ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి
- వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం
- అపారిశుధ్య నిర్మూలనపై శ్రద్ధ
- గ్రామ స్థాయిలో బడ్జెట్ రూపకల్పన
- డిజిటల్ వ్యవస్థకు మౌలిక వసతులు
- జిల్లా పంచాయతీ అధికారి జి.కోటేశ్వరరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్


జి.కోటేశ్వరరావు
జిల్లా పంచాయతీ అధికారి



ప్రగతికి పల్లెలే పట్టుకొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితే జిల్లా అభివృద్ధి సూచికల్లో ముందుకు వెళ్తోంది. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోంది. వాటిని ప్రజలు సద్వినియోగపరచుకోవాలి. కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీలకే ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేస్తోంది. ఈ నిధులు సద్వినియోగ పరచుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రధానంగా ఏడు అంశాలపై గ్రామాలు దృష్టి సారించాలి. అందులో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ వినియోగం ప్రధానమైనవి. మరుగుదొడ్లను శతశాతం నిర్మిస్తే పారిశుధ్యం మెరుగుపడుతుంది. గ్రామ పంచాయతీలను డిజిటలీకరణ చేపడుతున్నాం. గ్రామ స్థాయిలో బడ్జెట్ రూపకల్పనకు నాంది పలకాలి. ఈ ఆర్థిక సంవత్సరం నుంచే గ్రామ పంచాయతీల డిజిటల్ దిశగా అభివృద్ధి చేయడం జరుగుతోంది. జిల్లాలోని 1100 గ్రామ పంచాయతీల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలు, ప్రజలు వాటిని అందిపుచ్చుకునేందుకు చేపడుతున్న చర్యలపై జిల్లా పంచాయతీ అధికారి జి.కోటేశ్వరరావుతో ప్రజాశక్తి ముఖాముఖి.

ప్రశ్న: దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీల్లో శ్రీకాకుళం జిల్లాకు చోటు దక్కింది. ఉత్తమ పంచాయతీగా ఎంపికైన అంపోలులో ఎలాంటి చర్యలు చేపట్టారు?

జవాబు: రాష్ట్రంలోని 30 గ్రామ పంచాయతీలను కేంద్ర ప్రభుత్వం ఉత్తమ పంచాయతీలుగా గుర్తిస్తే అందులో శ్రీకాకుళం జిల్లా నుంచి అంపోలు గ్రామ పంచాయతీకి చోటు దక్కింది. ఈ ఎంపిక ఆనందదాయకం. ఈ గ్రామంలో ప్రధానంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలు అమలులో ప్రధానంగా దృష్టిపెట్టారు. దీనివల్ల పారిశుధ్యం మెరుగుపడింది. ఈ గ్రామంలో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాం. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఆర్థిక సంఘం నిధులు ఖర్చుపెట్టారు. ఉత్తమ పంచాయతీల ఎంపికకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గైడ్‌లైన్స్ ప్రకారం పనిచేయడం వల్లే ఈ అవకాశం దక్కింది.

ప్ర: ఆర్థిక సంఘం నిధుల వినియోగం ఎలా ఉంది?

జ: నీతి ఆయోగ్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఆర్థిక సంఘం నిధులు మంజూరవుతున్నాయి. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ అవసరాలతో పాటు కన్వర్‌జెన్సీ పనులకు నిర్దేశించిన ప్రాతిపదికన ఖర్చు చేయడం జరుగుతోంది. నేరుగా గ్రామ పంచాయతీలకే నిధులు మంజూరవుతుండడంతో గ్రామాల్లో ముందస్తు బడ్జెట్ రూపకల్పన చేసుకోవాల్సి ఉంటుంది.

ప్ర: విద్యుత్ వాడకాన్ని తగ్గించుకునేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జ: గ్రామాల్లో విద్యుత్ వినియోగం ఎక్కువగానే ఉండేది. దీనివల్ల విద్యుత్ దీపాల మార్పిడి తప్పనిసరైంది. ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో ఎల్ఇడి దీపాలను అమర్చుకునేందుకు వీలు కల్పించింది. జిల్లా వ్యాప్తంగా 1100 గ్రామ పంచాయతీల్లో ఎల్ఇడి దీపాలను అమర్చడానికి అభివృద్ధి నిధులు ఖర్చుచేసుకునేందుకు వెసులుబాటు ఉంది. కానీ, పార్లమెంటు అభివృద్ధి నిధుల నుంచి అనేక గ్రామ పంచాయతీలకు ఎల్ఇడి దీపాలను అమర్చారు. దీంతో గ్రామ పంచాయతీలపై భారం కొంత మేరకు తగ్గింది.

ప్ర: ఎల్ఇడి దీపాల మరమ్మతు జరగడం లేదని వస్తున్న ఫిర్యాదులపై మీ సమాధానం?

జ: ఎల్ఇడి దీపాలు అమర్చినప్పుడే వాటికి ఐదేళ్ల వారంటీ ఉంటుంది. వాటి నిర్వహణ బాధ్యత పంపిణీ దారులపైనే ఉంటుంది. గ్రామ పంచాయతీల్లో ఎక్కడైనా పాడైన ఎల్ఇడి దీపాలు ఉంటే తక్షణమే కార్యదర్శులు సంబంధిత ఏజెన్సీలకు ఫిర్యాదు చేయాలి. పంపిణీ దారులు మరమ్మతుకు పూర్తి బాధ్యత వహించాలి.

ప్ర:పారిశుధ్యం మెరుగునకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జ: గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పరచడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. తడి, పొడి చెత్తసేకరణ, సంపద తయారీకి గ్రామ పంచాయతీలు సిద్ధమవుతున్నాయి. చెత్తసేకరణకు సిబ్బంది నియామకానికి ప్రభుత్వం అనుమతించింది. గ్రామ పంచాయతీలే పారిశుధ్య నిర్వహణ బాధ్యతకు ప్రణాళికలు రూపొందించాలి.

ప్ర: డిజిటల్ వినియోగంపై గ్రామ పంచాయతీలు ఎలా సన్నద్ధమవుతున్నాయి?

జ: గ్రామ పంచాయతీల్లో డిజటల్ అభివృద్ధికి చర్యలు మొదలు పెట్టాం. సొంత భవనాలతో పాటు గ్రామ పంచాయతీలకు కంప్యూటర్లను సమకూర్చడం జరుగుతోంది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత డిజటల్ వ్యవస్థను గ్రామాల్లో అమలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. 12 రకాలైన సేవలు డిజిటల్ ద్వారానే అందించాలని భావిస్తున్నారు. అందువల్ల ఇప్పుడు డిజటలీకరణ వేగవంతమవుతోంది. ఇది పూర్తయితే జనన, మరణ, ధ్రువీకరణ పత్రాలు, పన్నుల సేకరణ, భవన నిర్మాణాలకు అనుమతుల జారీ, చెల్లింపులు తదితర అంశాలపై ఇప్పటికే సాఫ్ట్‌వేర్‌లు రూపొందించడం జరిగింది. ఎసెస్‌మెంటు డిజిటల్ ప్రాతిపదికనే చేపడుతున్నాం.


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులు (ఫైల్)

తగ్గిన ప్రమాదాలు

పెరిగిన మృతులు

ప్రమాదాల నివారణలో ఫలించిన పోలీసుల ప్రయత్నాలు
అక్రమార్కులపై ఏసిబి పంజా



ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించి, ప్రమాదాల నివారణలో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఏడాది రెండో అర్ధ భాగంలో ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన త్రివిక్రమవర్మ నేరాలను అదుపు చేయడం, రోడ్డు ప్రమాదాల స్థాయి తగ్గించడంలో చేసిన కృషి మంచి ఫలితాలను ఇచ్చింది. ఏప్రిల్‌లో డిజిపి సాంబశివరావు రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించడం జిల్లా చరిత్రలోనే ప్రథమం.

జిల్లాలో జాతీయ రహదారి వెంబడి 11, రాష్ట్ర రహదారులపై మూడు పెట్రోలింగ్ వాహనాలు 24 గంటలు తిరుగుతున్నాయి. వీటికి జిపిఎస్‌ను అనుసంధానం చేసి వాటి పనితీరును జిల్లా కేంద్రం నుంచి పర్యవేక్షిస్తున్నారు. వీటికి ఎస్ఐ స్థాయి అధికారికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. వీరు గ్రామాలున్న చోట జాతీయ రహదారి మధ్యలో ఉన్న మీడియన్స్ పై నుంచి రాకపోకలు చేయడాన్ని గుర్తించి సంబంధిత పోలీసులకు సమాచారం అందించి, వాటిని నివారించే చర్యలను తీసుకుంటున్నారు. జాతీయ రహదారి వెంబడి ప్రమాదాలు సంభవిస్తున్న శ్రీకాకుకుళం రూరల్, నరసన్నపేట, జె.ఆర్‌పురం, ఎచ్చెర్ల, కోటబొమ్మాళి, కంచిలి, రాజాంను పోలీసులు గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. జాతీయ రహదారి వెంబడి ఇచ్ఛాపురం నుంచి పైడిభీమవరం వరకు ఎనిమిది చోట్ల స్టాప్ వాష్ గో కార్యక్రమాన్ని ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ పోలీసులు చేపడుతున్నారు. జాతీయ రహదారిలోని అన్ని కూడళ్లలో సోలార్ బ్లింకర్స్‌ను ఏర్పాటు చేశారు. దీంతోపాటు ప్రతి నెలా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారి భద్రతా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి ప్రమాదాలపై సమీక్షిస్తున్నారు. 2017 ఆగస్టు నుంచి జిల్లాలో ఈ-చలానా వ్యవస్థను అమలు చేస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలను అధిగమంచినా, జాతీయ రహదారిపై ఎదురుగా వచ్చినా మీడియన్ నుంచి రాకపోకలు సాగించే వాహనాలకు ఈ-చలానాను పోలీసులు అమలు చేసి అపరాధరుసం వసూలు చేస్తున్నారు.

జిల్లాలో 2015లో 5416, 2016లో 4912, 2017 డిసెంబర్ 29 వరకు 4,629 కేసులు నమోదయ్యాయి. వీటిలో సాధరణమైనవి 2015లో 4148, తీవ్రమైనవి 106, 2016లో సాధరణమైనవి 3,624, తీవ్రమైనవి 103, 2017లో సాధారణమైనవి 3,341, తీవ్రమైనవి 142 నమోదయ్యాయి.

రోడ్డు ప్రమాదాలు

2015లో 1,118 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 297 మంది మృతి చెందారు. 1,587 మంది గాయాలపాలయ్యారు. 2016లో 1040 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 303 మంది మృతి చెందారు. 1,592 మంది గాయాలపాలయ్యారు. 2017లో 874 ప్రమాదాలు సంభవించగా, 329 మృత్యవాత పడ్డారు. 1,256 మంది గాయాలపాలయ్యారు.

హత్యలు

జిల్లాలో 2015లో 25, 2016లో 30, 2017 డిసెంబర్ 29 వరకు 28 నమోదయ్యాయి. ఆస్తి కోసం జిల్లాలో 2015లో 3, 2016లో 1, 2017 డిసెంబర్ 29 వరకు ఒక కేసు నమోదైంది.

ఇళ్లల్లో దొంగతనాలు

జిల్లాలో 2015లో 97, 2016లో 67, 2017 డిసెంబర్ 29 వరకు 91 కేసులు నమోదయ్యాయి. సాధారణ దొంగతనాలు జిల్లాలో 2015లో 190, 2016లో 137, 2017 డిసెంబర్ 29 వరకు 101 కేసులు నమోదయ్యాయి.

దాడులు

జిల్లాలో 2015లో 17, 2016లో 8, 2017 డిసెంబర్ 29 వరకు 12 కేసులు నమోదయ్యాయి. కిడ్నాప్‌లు జిల్లాలో 2015లో 25, 2016లో 16, 2017 డిసెంబర్ 29 వరకు 11 కేసులు నమోదయ్యాయి. రేప్ కేసులు జిల్లాలో 2015లో 55, 2016లో 42, 2017 డిసెంబర్ 29 వరకు 38 కేసులు నమోదయ్యాయి. హత్యాయత్నం కేసులు 2015లో 909, 2016లో 820, 2017 డిసెంబర్ 29 వరకు 608 కేసులు నమోదయ్యాయి. మోసం చేసిన కేసులు జిల్లాలో 2015లో 131, 2016లో 125, 2017 డిసెంబర్ 29 వరకు 118 కేసులు నమోదయ్యాయి.

ఆస్తుల అపహరణకు సంబంధించి 2015లో 291, 2016లో 207, 2017 డిసెంబర్ 29 వరకు 189 కేసులు నమోదయ్యాయి. 2015లో రూ.1.37 కోట్లు నష్టపోగా, 220 కేసుల్లో రూ.76.87 లక్షలు, 2016లో రూ.97.30 లక్షలకు గానూ 148 కేసుల్లో రూ.62.06 లక్షలు, 2017 డిసెంబర్ 29 వరకు రూ.1,22,57,853కు గానూ 97 కేసుల్లో రూ.37,28,337 రికవరీ చేశారు. సంతకవిటి మండలంలో ఇండీట్రేడ్ షేర్‌మార్కెట్ బ్రోకర్ టంకాల శ్రీరామ్ సుమారు రూ.200 కోట్లు స్థానికుల నుంచి వసూలు చేసి కార్యాలయానికి తాళాలు వేసి రూ.18 కోట్లకు ఐపి పెట్టి పరారయ్యాడు. ఈ కేసులో నిందితుడితో పాటు పాటు అయనకు సహకరించిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

జిల్లాలో మహిళలపై వరకట్న వేధింపులు, హత్యలు, ఆత్యహత్యలు, హత్యలు, రేప్, అక్రమరవాణా, అపహరణ, ఈవ్‌టీజింగ్ తదితర కేసుల్లో 2015లో 474, 2016లో 486, 2017 డిసెంబర్ 29 వరకు 418 కేసులు నమోదయ్యాయి.

ఎస్‌సి, ఎస్‌టి కేసులు... 2015లో 71, 2016లో 64, 2017 డిసెంబర్ 29 వరకు 45 కేసులు నమోదయ్యాయి.

మిస్సింగ్ కేసులు

జిల్లాలో 2015లో బాలురు 34, బాలికలు 46, మహిళలు 124, పురుషులు 74 మొత్తం 277 మిస్సింగ్ కేసులు నమోదు కాగా 247 కేసులను పరిష్కరించారు. 2016లో బాలురు 35, బాలికలు 38, మహిళలు 101, పురుషులు 65 మొత్తం 239 కేసులు నమోదు కాగా, 205 కేసులను పరిష్కరించారు. 2017 డిసెంబర్ 29 వరకూ బాలురు 5, బాలికలు 31, మహిళలు 91, పురుషులు 36 మొత్తం 163 కేసులు నమోదు కాగా 122 చేధించారు.

జూదం కేసుల్లో...

2015లో 183 కేసుల్లో 1184 మందిని అరెస్టు చేసి రూ.23,82,300 నగదు, 45 మోటార్ సైకిల్స్ 128 సెల్‌ఫోన్లు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. 2016లో క్రికెట్ బెట్టింగ్ కేసుతో కలిపి 184 కేసుల్లో 1,220 మందిని అరెస్టు చేసి రూ.61,34,631 నగదు, 104 మోటార్ సైకిల్స్, 202 సెల్‌ఫోన్స్, కారు, ఆటో, 11 తులాల బంగారం, ఒక ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. 2017లో 171 కేసుల్లో 1088 మందిని అరెస్టు చేసి రూ. 48,37,638 నగదు, 90 మోటార్ సైకిళ్లు, 95 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

కోడిపందెంలో...

2015లో 12 కేసుల్లో 38 మందిని అరెస్టు చేసి రూ.15,445, 18 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. 2016లో ఐదు కేసుల్లో 33 మందిని అదుపులోకి తీసుకొని రూ.17,305, 13 కోడిపుంజులు, 2017లో రెండు కేసుల్లో రూ.600, ఐదు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి రవాణా చేస్తున్న కేసుల్లో 2015లో 5 కేసులు నమోదు చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని 586.12 కేజీల గంజాయిని, రెండు కార్లు, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. 2016లో ఏడు కేసులు నమోదు చేసి 15 మందిని అదుపులోకి తీసుకొని 1036.070 కేజీల గంజాయిని, నాలుగు కార్లు, రెండు బొలోరా వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. 2017లో 9 కేసులు నమోదు చేసి 23 మందిని అదుపులోకి తీసుకొని 2351.335 కేజీల గంజాయిని, ఒక లారీ, వ్యాన్, స్కార్పియో, ఆటో, ఆరు కార్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

గుట్కా అక్రమంగా రవాణా చేస్తున్న 41 మందిని 29 మంది కేసుల్లో అరెస్టు చేసి రూ.46,05,560 విలువైన 2,745 ప్యాకెట్‌లు, 102 బాక్స్‌ల గుట్కాను మూడు వ్యాన్‌లు, ఒక కారు, సుమో, ఐచర్ వ్యాన్, ఆటో, మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.


చోరీ కేసులో నిందితులు, బంగారు ఆభరణాలతో ఎస్‌పి (ఫైల్)

విషాదాలు


శ్రీకాంత్ మృతదేహం (ఫైల్)

ఆస్తి తగాదాల విషయంలో రాజాం నగరానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు నిద్రిస్తున్న తన కుమారుడు శ్రీకాంత్‌ను కత్తితో దాడి చేసి హత్య చేశాడు. శ్రీకాకుళం నగరంలోని తిలక్‌నగర్‌లో పెళ్లికి అంగీకరించలేదని పెళ్లి నిశ్చయమైన యువతి, అమె తల్లిపై కత్తితో దాడి చేసి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఉదయం వాకింగ్‌కు వెళ్లిన శ్రీకూర్మం సర్పంచ్ బరాటం రామశేషుపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన సంచలనం సృష్టించింది. వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు ఉప్పుటేరులో మువ్వల సందీప్(14) పడి మృతిచెందాడు. సీతంపేట మండలం ఆడాలి గ్రామంలో గిరిజనుడు టి.జగదీశ్ (46) మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. టెక్కలి మండలం బొరిగిపేట రహదారిపై ఎదురెదురుగా వస్తున్న ట్రాక్టర్, ద్విచక్ర వాహనానం ఢీకొని ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తుల్లో కెల్లి లచ్చన్న మతి చెందాడు. హార్టికల్చర్ పీడీ పి.వి రమేష్‌బాబు(55) విహారయాత్ర విషాదయాత్రగా మిగిలి పోయింది. కుటుంబసభ్యులతో కలిసి అరుకు పిక్నిక్ వెళ్లి గుండెపోటుతో మృతిచెందారు. రాజాంలో పోలీస్ క్వార్టర్స్ వద్ద సైకిల్ పై పాలు అమ్మకానికి వెళ్తున్న ఎనిమిదో తరగతి చదువుతున్న బొబ్బిలి చందును ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో మృతి చెందాడు.

ఎంవిఐ కేసులు

2015లో 79,051 మందిపై కేసులు నమోదు చేసి వారి నుంచి రూ.1,61,89,300 అపరాధరుసుము వసూలు చేశారు. 2016లో 77,390 మందిపై కేసులు నమోదు చేసి, వారి నుంచి రూ.1,49,00,430 అపరాధ రుసుము వసూలు చేశారు. 2017లో 82,244 మందిపై కేసులు నమోదు చేసి వారి నుంచి రూ.2,55,95,350 అపరాధ రుసుము వసూలు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్

2015లో 7,450 మందిపై కేసులు నమోదు చేసి, వారి నుంచి రూ.36,57,900 అపరాధ రుసుము వసూలు చేశారు. 2016లో 7,555 మందిపై కేసులు నమోదు చేసి, వారి నుంచి రూ.34,75,800 అపరాధ రుసుము వసూలు చేశారు. 2017లో 5,455 మందిపై కేసులు నమోదు చేసి వారి నుంచి రూ.10,92,500 అపరాధ రుసుము వసూలు చేశారు.

లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్

పలాస, కాశీబుగ్గ పట్టణాల్లో లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్‌ను ప్రారంభించారు. ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి ఎనిమిది వేల మందిని అందులో రిజిస్ట్రేషన్ చేయించి, ఉచితంగా వారి ఇళ్లల్లో అవసరమైనప్పుడు పోలీస్ సేవలు అందుబాటులోకి తెచ్చారు. ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్‌ను నిర్వహించి, అర్జీదారుల నుంచి ఎస్‌పి నేరుగా ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. దీంతోపాటు కుటుంబ సలహా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. 42 మంది హెూంగార్డు డ్రైవర్లను నియమించారు. అగ్రిగోల్డ్ బాధితులకు సాంత్వన కలిగించేందుకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించి సుమారు రెండు లక్షల మంది బాధితుల బాండ్లు పరిశీలన, నమోదు ప్రక్రియను నిర్వహించారు. నగరంలో ప్రత్యేక నిఘా కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూం ద్వారా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా రెండు వేల మంది ఔత్సాహిక యువతను కమ్యూనిటీ పోలీస్ ఆఫీసర్‌లుగా నియమంచి, పోలీసు విధుల్లో సహాయకారులుగా వినియోగిస్తున్నారు.


ఐటిడిఎ డిఇఇ ఇంట్లో సోదాలు చేస్తున్న ఏసిబి అధికారులు (ఫైల్)

జిల్లాలో అవినీతి నిరోధకశాఖ అధికారులు ఈ ఏడాది 14 మంది లంచావతారులను పట్టుకుని, కటకటాల వెనక్కి పంపించారు. నాలుగు చోట్ల ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో అక్రమార్కులు, వారి బంధువుల ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. రెవెన్యూ, పోలీస్, ఖజానా, మున్సిపల్‌శాఖకు చెందిన పలువురు అధికారులు, ఉద్యోగులు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు.

బెల్ట్‌షాపులు

ఎక్సైజ్‌శాఖ పరిధిలో జిల్లావ్యాప్తంగా 163 కేసులు ఈ ఏడాది డిసెంబర్ వరకు నమోదయ్యాయి. 171 మంది గొలుసు దుకాణాల నిర్వాహకులను అరెస్టు చేశారు.


మద్దతు ధర లేక పసుపు రైతు విలవిల

సిండికేట్‌గా మారిన దళారులు

కావిడి ధర రూ.ఐదు వందలకు మించని వైనం

ప్రజాశక్తి-సీతంపేట

ఏజెన్సీ ప్రాంతం పసుపునకు అంతర్జాతీయ ఖ్యాతి గాంచింది. ఈ ప్రాంతంలో గిరిజనులు స్వయంగా ఈ పంటను పండిస్తారు. కనుక రంగు,రుచి కలిగి అత్యుత్తమ ప్రమాణాలతో ఉండడంతో ఇక్కడ పసుపు కొమ్ములు ప్రసిద్ధి చెందాయి. సీతంపేట ఏజెన్సీల్లో సుమారుగా పది వేల ఎకరాల్లో పసుపు పంట విస్తరించి ఉంది. 2017లో కూడా పసుపు పంట దిగుబడి బాగానే ఉంది. మండలంలోని బుడగరాయి,లాడ పాం్రడ, రామానగరం, పూతికవలస, కొడిశ తదితర ప్రాంతాల్లో పసుపు పంట పండిస్తున్నారు. అయితే పంటకు ధర పతనమవడంతో గిరిజనులు విలవిల్లాడుతున్నారు. సీతంపేట సంతలో కావిడి పసుపు సుమారుగా రూ.400 నుంచి 500 మధ్యలో ధర పలుకుతోంది. దీంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. బయటి మార్కెట్లో కిలో పసుపు రూ.100 నుంచి రూ.120 వరకు ధర ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, రాజమండ్రి, ఒడిశా, పర్లాకిమిడి, భువనేశ్వర్ తదితర ప్రాంతాల నుంచి దళారులు సిండికేట్‌గా మారి ధరలు తగ్గిస్తున్నారు. దీంతో గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. పండగ గడిచిపోతే పసుపు ధర ఇంకా తగ్గవచ్చని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. గిరిజనుల కోసమే ఏర్పాటు చేసిన జిసిసి(గిరిజన సహకార సంస్థ) ఉన్నప్పటికీ రెండు,మూడు రకాలు తప్ప మిగతా రకాలను కొనుగోలు చేయడం లేదు. కొన్ని రకాలు గిరిజనుల నుంచి కొనుగోలు చేసినా మార్కెట్ ధర కల్పించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.



సంతకు కావిడితో తీసుకొచ్చిన పసుపు

కావిడి పసుపు ధర తగ్గింది



2016తో పోల్చితే 2017లో పసుపు ధర సగానికి పడింది. 2016లో కావిడి పసుపు ధర రూ.800 పైగా పలికింది. అయితే 2017లో రూ.500కి పడిపోయింది.

సవర సుందరరావు
గిరిజనుడు

మార్కెట్ ధర కల్పించాలి



ఆరుగాలం శ్రమించి పండించిన గిరిజన ఉత్పత్తులకు గిరిజన సంక్షేమ సహకార సంస్థ ద్వారా కొనుగోలు చేసి మార్కెట్ ధర కల్పించాలి.

పి.సాంబయ్య,
గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి

రుగడలో గజరాజుల సంచారం

భీతిల్లుతున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-హిరమండలం

మండలంలో రుగడ గ్రామ పంచాయతీ పరిధిలో గజరాజులు సంచరిస్తూ పలు పంటలను నాశనం చేస్తుండడంతో ప్రజలు భీతిల్లుతున్నారు. రెండు రోజుల క్రితం నూర్చిన ధాన్యాన్ని చెల్లాచెదురుగా చేశాయని రైతులు వాపోతున్నారు. ఆదివారం ఉదయం అంగూరు నర్సింహులుకు చెందిన అరటితోటలను నాశనం చేశాయని సంబంధిత గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏనుగులు ఈ ప్రాంతంలో సంచరించి పాతపట్నం మండలానికి చెందిన వ్యక్తిని హతమార్చడంతో ప్రజలు బయటకు వచ్చేందుకు భయాందోళన చెందుతున్నారు. పలుమార్లు అటవీశాఖాధికారులకు సమాచారమిచ్చినా ప్రయోజనం లేదని వారు వాపోతున్నారు. గతంలో నాశనం చేసిన పంటలకు నష్టపరిహారం అందించలేదనీ, ఇప్పుడు కూడా పంట నష్టం జరిగిందని, నష్టపరిహారాన్ని అందజేయాలనీ, అలాగే ఏనుగులను ఇతర ప్రాంతాలకు తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఏర్పాటు చేయరూ...

ప్రజాశక్తి-వీరఘట్టం

రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేయాలని మండలంలోని గడగమ్మ గ్రామానికి చెందిన సర్పంచ్ రఘుమండల వెంకటరమణతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో బోర్లు ఉన్నప్పటికీ తాగేందుకు నీరు పనికిరావడం లేదనీ, సమీపంలో ఉన్న నాగావళి నదివద్దకు వెళ్లి చెలమల ద్వారా నీరుతోడుకుని తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, అడుగుటే నీరు తాగడంవలన మలేరియా, డయేరియా వంటి వ్యాధులకు గురవుతున్నామని వాపోయారు. ఈ విషయమై గ్రీవెన్స్, పల్లెకుపోదాం, జన్మభూమి వంటి కార్యక్రమాల్లో అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని వాపోయారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి రక్షిత మంచినీటి పథకం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

సందడిగా కొత్త సంవత్సర వేడుకలు

పాలకొండ: కొత్త సంవత్సరం ప్రారంభం కావడంతో డిసెంబర్ 31వ తేదీ నుంచే సందడి వాతావరణం చోటుచేసుకుంది. పట్టణమంతా కలకలలాడుతూ కనిపించింది. మార్కెట్‌రోడ్డులో జనసమూహం కనిపించింది. అధికారులు, నాయకుల ఇళ్లల్లో హడావుడి మొదలైంది. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పాలవలస రాజశేఖరం జన్మదిన వేడుకలు 1వ తేదీ కావడంతో వైసిపి నాయకుల్లో కూడా సందడి కనిపించింది. మొత్తానికి అందరూ సంతోషాలతో కొత్త సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. బేకెలు, పండ్లు షాపులు వద్ద జనం క్యూకట్టారు.

తమ్మినాయుడు కళాశాలలో సందడి

ప్రజాశక్తి-పాలకొండ

తమ్మినాయుడు జూనియర్ కళాశాలలో ఆదివారం ఫేర్‌వెల్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో చిందులు వేశారు. దీంతో ఉత్సాహవంతమైన వాతావరణం చోటుచేసుకుంది. కళాశాల అధ్యక్షులు ఎస్.నారాయణమ్మ, ప్రిన్సిపల్ ఎ.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో కూడా ప్రాధాన్యత సాధించాలన్నారు.



ఫేర్‌వెల్‌డే సందర్భంగా డ్యాన్సు చేస్తున్న విద్యార్థినులు

'ఎన్‌టిఆర్ జలసిరి' పరిశీలన

ప్రజాశక్తి-భామిని

మండలంలో ఎన్‌టిఆర్ జలసిరి బోర్లును ఐటిడిఎ పిఒ ఎల్.శివశంకర్ ఆదివారం పరిశీలించారు. ముందుగా పెద్దదిమిలి ఎస్‌సికాలనీ ఐఎస్ఎల్ మరుగుదొడ్లుకు సంబంధించిన పనులను పరిశీలించారు. 40 కుటుంబాలతో ఆయన మాట్లాడి ఐఎస్ఎల్ త్వరితగతిన పూర్తిచేస్తే అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా వారు బోరు మంజూరు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించారు. అనంతరం మణిగ పంచాయతీ పరిధిలో ఎన్‌టిఆర్ జలసిరి బోర్లు తవ్వకాలను సందర్శించారు. జలసిరి పథకాన్ని గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని, మెరుగైన పంటలు పండించుకోవాలన్నారు. ఐటిడిఎ గిరిజనులకు ఎప్పుడు అండగా ఉంటుందని సమస్యలుంటే నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమణ, ఎపిఒ బాబూరావు, వెలుగు సిసిలు తదితరులు పాల్గొన్నారు.



మణిగలో జలసిరి బోరును పరిశీలిస్తున్న పిఒ

'విజయవంతం చేయాలి'

ప్రజాశక్తి-హిరమండలం

ఈ నెల రెండు నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మన ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ వి.రామస్వామి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమం చేపడుతుందన్నారు. ఇందులో తహశీల్దార్,ఎంపిడిఒ రెండు బృందాలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అందరూ జన్మభూమిని సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-హిరమండలం

నూతన సంవత్సర వేడుకలను మండలంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. హిరమండలం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కె.వెంకటేశ్వరరావు కేకును కట్ చేసి స్వీట్లను అందజేశారు.అలాగే యువత నూతన సంవత్సర వేడుకలను స్నేహితులు,బంధువుల సమక్షంలో భారీ ఎత్తున జరుపుకున్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

ప్రజాశక్తి-వీరఘట్టం

మండల కేంద్రంలో ప్రియాంక ఫిల్లింగ్‌స్టేషన్ వద్ద ఎస్ఐ జి.అప్పారావు ఆదివారం ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈయనతో పాటు సిబ్బంది ఉన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బంది

10వ తరగతి విద్యార్థులకు అవగాహన



సూచనలు, సలహాలు అందిస్తున్న సైకాలజిస్టు

ప్రజాశక్తి-సీతంపేట

10వ తరగతి విద్యార్థులకు భవిష్యత్తుపై సైకాలజిస్టు బాలకృష్ణ అవగాహన కల్పించారు. మండలంలో నాయుడుమల్లి బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు భవిష్యత్తుపై పలు సూచనలు, సలహాలు అందించారు. ఏ విధంగా మనం మెలగాలి, క్రమశిక్షణతో ఉండాలని, ఇప్పటి నుంచే ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. కంప్యూటర్ విద్య ద్వారా ఏ విధంగా ముందుకు వెళ్లాలో సూచనలు, సలహాలు అందించారు. స్కిల్‌డవలప్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. ఒక పనిపై మనకు నైపుణ్యం ఉంటే దాంతో కూడా ముందుకు వెళ్లవచ్చన్నారు. ఈయనతో పాటు హెచ్ఎం నారాయుడు, డిప్యూటీ వార్డెన్ మీనక భాస్కరరావు ఉన్నారు.

సమానపనికి సమాన వేతనమెప్పుడు?

ప్రజాశక్తి-వీరఘట్టం

సమాన పనికి సమాన వేతనం అందించాలని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ తరహాలో విలీనం చేయాలనీ, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వేతనాలు చెల్లించాలనీ, థర్డ్‌పార్టీని తీసివేసి ఆ శాఖే నేరుగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఈ నెల 27న పెద్ద ఎత్తున సమ్మె చేయనున్నామని హెచ్చరించారు. అలాగే ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, మెడికల్ అలవెన్స్ కూడా అందజేయాలని డిమాండ్ చేశారు.

'బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చొద్దు'

ప్రజాశక్తి-సీతంపేట

బోయ, వాల్మీకులను ఎస్‌టిల్లో చేర్చవద్దని గిరిజన సంఘం నేత బిడ్డిక అప్పన్న ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పొందిన జాతులను ప్రభుత్వాలు రాజకీయ లబ్దికోసమే ఇటువంటివి ప్రకటిస్తున్నాయన్నారు. దీనివలన గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి జిల్లాలో అనేక గిరిజన గ్రామాలు ఉన్నాయని వాటిని ఐదవ షెడ్యూల్‌లో చేర్చితే వారు అభివృద్ధి చెందుతారని, ఇప్పటికే తాగునీరు, రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే గిరిజనులు వెనుకబడి ఉన్నారన్నారు. ఐదవషెడ్యూల్‌లో ఈ గ్రామాలు చేర్చాలని ఎప్పటినుంచో గిరిజనులు డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



బిడ్డిక అప్పన్న

పాత సంవత్సరానికి వీడ్కోలు...

కొత్త సంవత్సరానికి స్వాగతం

- సంబరాలు చేసుకున్న జిల్లావాసులు
- రాజాం తృప్తి రిసార్ట్స్‌లో ప్రత్యేక కార్యక్రమాలు
- అర్ధరాత్రి వరకూ ముగ్గుల నడుమ నారీమణులు



ముగ్గులు వేస్తున్న నారీమణులు

ప్రజాశక్తి-రాజాం

ఏడాది కాలంపాటు తీపి, చేదు అనుభవాలను జ్ఞాపకాలుగా మిగిలించి వెళ్లిపోతున్న పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, భవిష్యత్తు అనుభవాల కోసం కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆదివారం జిల్లా వాసులు ఆనందోత్సవాల్లో మునిగి తేలారు. మందుబాబుల చిందులు, యువతీయువకుల కేరింతలు, అర్ధరాత్రి వరకూ రంగవల్లుల నడుమ నారీమణులు ఆనందడోలాయమానంలో తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. రాజాం మండలం కంచరాం దరిలో ఉన్న తృప్తి రీసార్ట్స్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమాలకు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

నారీమణుల రంగవళ్లులు

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నారీమణులు అర్ధరాత్రి వరకూ వివిధ రంగులతో తమ ఇళ్ల ముందు రంగవళ్లులను తీర్చిదిద్దారు. గతేడాది అనుభవాలను జ్ఞాపకం చేసుకుంటూ కొత్త కొత్త డిజైన్లతో ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటుకున్నారు. తమ ఇళ్లను నూతన సంవత్సరంలో మరింత వెలుగొందాలనే కాంక్షతో అందంగా అలంకరణ చేపట్టారు. దీంతో ఆయా ఇళ్ళల్లో ఉన్న చిన్నారులకు పండగ వాతావరణం కనిపించింది.

కేరంతల నడుమ యువత

గడిచిన ఏడాది కాలంలో కలిగిన తీపి, చేదు అనుభవాలను తమ జీవితాల్లో మిగిల్చి వెళ్లిపోతున్న 2017కు వీడ్కోలు పలకడంలోనూ, భవిష్యత్తును



అందంగా రూపుదిద్దుకోవాలనే ఆలోచనలో భవిష్యత్తు ప్రణాళికలకు బాటలు వేసే దిశగా 2018కు స్వాగతం పలుకుతూ యువతీయువకులు కేరింతల నడుమ తేలియాడారు. ఉదయం నుంచి తమ స్నేహితులను కలుసుకుంటూ 2017వ సంవత్సరంలోని తమ జ్ఞాపకాలను తెలియజేసుకున్నారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా ఒక్క నిమషం నిలిచిపోయి మరలా కొత్త పుంతలతో వెలుగులు ప్రసాదించడంతో అందరూ ఒక్కసారిగా కేరింతలు కొడుతూ కొత్త సంవత్సరానికి 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ కరచాలనాలు, ఆలింగనాలు చేసుకుంటూ స్వాగతం పలికారు.

మందుబాబుల చిందులు

మందుబాబుల ఆనందానికి అంతూ పొంతూ లేకుండాపోయింది. కొత్త సంవత్సరంలో మరింత మద్యం సేవించాలని కొంతమంది, పూర్తిగా మద్యం మానేద్దామని మరికొంతమంది యోచిస్తూ ఆదివారం అర్ధరాత్రి వరకూ మద్యం సేవించి పాతసంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ పండగలా చేసుకున్నారు. దీంతో ఆయా మద్యం దుకాణాలు తాగుబోతులతో కిటకిటలాడాయి.

రైతులకు 24 గంటలూ విద్యుత్ సరఫరా

విద్యుత్ శాఖ మంత్రి కళా వెంకటరావు



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న కళా వెంకటరావు

ప్రజాశక్తి-రణస్థలం

రాష్ట్రంలో ఉన్న రైతులకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు అన్నారు. మండలంలోని పిషిణి గ్రామంలో రూ.1.45 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం నెలివాడ, పెద్దపిషిణి, చిన్నపిషిణి గ్రామాల్లో రూ.1.9 కోట్ల వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంకులు ప్రారంభించారు. అలాగే భావరాజుపాలెంలో సెల్‌ఫోన్‌తో ఆపరేటింగ్ చేసే ఐదు నక్షత్రాల మోటార్లను ప్రారంభించి రైతులకు అంకితం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అను నిత్యం రైతుల శ్రేయస్సు, వారి అభివృద్ధి కోసం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు పచ్చని పోలాలతో ఎప్పుడూ పచ్చగా ఉండాలని రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణాలు చేసింది. తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. ఈ ప్రాంత రైతులు కలలు గన్న తోటపల్లి ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే ఘనత సిఎం చంద్రాబాబుకే దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వాలు సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణంలో జాప్యం చేయడంతో సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రైతులు పంటలు పండించి అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని అందుకే తెలుగుదేశం ప్రభుత్వం వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటీ నెరవేరుస్తూ మాట నిలబెట్టుకుంటుందని అన్నారు.

జనవరి 2వ తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు కొత్తగా రేషన్ కార్డులు, పెన్షన్లు అందించనున్నట్లు తెలిపారు. రణస్థలం మండలంలోని పాతర్లపల్లి-ఎన్‌జిఆర్‌పురం, కమ్మసిగడాం-తిరుపతిపాలేం గ్రామాలకు తారు రోడ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి గొర్లె విజయ్‌కుమార్, ఎచ్చెర్ల ఎంపిపి బల్లాడ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి దుమ్ము అశోక్, మాజీ ఎంపిపి డిజిఎం ఆనందరావు, నాయకులు లంక శ్యామలరావు, కలిశెట్టి సహదేవుడు, కలిశెట్టి అప్పలనాయుడు, తహశీల్దార్ కె.శ్రీరాములు, ఎంపిడిఒ యు.కుమార్‌పట్నయక్, ఎలక్ట్రికల్ ఎస్ఇ దత్తి సత్యనారాయణ, డిఇ కె.చలపతిరావు, ఎడి మధుకుమార్ తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఇటుక ధరలకు రెక్కలు



బట్టీలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఇటుక

ప్రజాశక్తి-రణస్థలం

పేదవాడు దగ్గర నుంచి ధనవంతుడు వరకు ఇళ్లు కట్టాలంటే అతి ముఖ్యమైనది ఇటుకలు. నేడు ఇటుకల ధరలకు రెక్కలు వచ్చి కొనలేని పరిస్థితుల్లో ఉన్నారు. కొన్ని నెలల క్రితం రెండు వేల ఇటుక రూ.5 వేల నుంచి రూ.6 వేలు వరకు ఉండేది. నేడు అదే రెండు వేలు ఇటుక రూ.11 వేలు నుంచి రూ.12 వేలు వరకు పలుకుతుంది. అదైనా ఇటుక కావాలంటే ఎన్ని వేలు ఇటుక కావాలో నెల ముందుగా అడ్వాన్స్‌గా డబ్బులు చెల్లిస్తేనే ఇటుక దోరుకుతుంది.

ఇటుక రేట్లు పెరిగిపోవడంతో చాలా మంది వరకు ఇళ్ల నిర్మాణాలు చేయాలనుకునేవారు కూడా వాయిదా వేసుకుంటున్నారు. ప్రస్తుతం ఇళ్లు కడుతున్న వారు కూడా రేట్లు పెరగడంతో డబ్బులు చాలక ఇళ్ల నిర్మాణాలను మధ్యలోనే నిలుపుదల చేశారు. ఒకేసారి ఇసుక, సిమెంటు, ఇటుకల రేట్లు అమాంతంగా పెరిగిపోవడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇటుక ధరలు తగ్గకపోతే ఇళ్లను నిర్మించుకోలేమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా రేట్లు ఉంటే సామాన్య ప్రజలు ఇళ్లు ఎలా కట్టుకోవాలని వాపోతున్నారు. ఇటుక తయారీ దారులు ఇటుక రేటును తగ్గించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటుకల రేటులను అదుపులో ఉండేటట్లు చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

గోవిందరావుకు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-లావేరు

లావేరుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి లంకలపల్లి గోవిందరావును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళా వెంకటరావు ఆదివారం పరామర్శించారు. కొంతకాలంగా గోవిందరావు అనారోగ్యానికి గురికావడంతో మంత్రి ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు మండల ప్రత్యేక ఆహ్వానితులు ముప్పిడి సురేష్, ఎచ్చెర్ల ఎఎంసి చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, పార్టీ నాయకులు మీసాల వెంకటరమణ, పి.మధుబాబు, ఆర్.ప్రకాశరావు, ఎం.శంకరరావు, మల్లేశ్వరరావు, కె.శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న నదీతీర ప్రాంత ప్రజలు

తీర గ్రామాల ప్రజలు దీక్షల్లో పాల్గొనాలి

ప్రజాశక్తి-సంతకవిటి

మండల పరిధి వాల్తేరు గ్రామం బలసలరేవు వద్ద నాగావళి నదిపై వంతెన నిర్మాణం కోసం చేపడుతున్న రిలేనిరాహారదీక్షకు నదీతీర గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా దీక్షలో పాల్గొనాలని వంతెన పోరాటకమిటీ కన్వీనర్ జి.నారాయణస్వామి తెలిపారు. నాగావళి నదిపై వంతెనను నిర్మించే వరకూ పోరాటం ఆపే ప్రసక్తే లేదని, దీక్షలు చేపట్టి నేటికి 316 రోజులు పూర్తయినా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు చలించడం లేదన్నారు. ఇకపై దీక్షల్లో ప్రజలంతా పాల్గొని మరింత ఉధృతం చేయాలని కోరారు. వాల్తేరు-ఇసుకలపేట గ్రామాల మధ్య వంతెన లేకపోవడం వల్ల ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీక్షల్లో వంతెన సాధనకమిటీ సభ్యులు, పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

యూత్‌క్లబ్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-లావేరు

యూత్‌క్లబ్ అభివృద్ధికి కృషి చేయాలని ఆ క్లబ్ అధ్యక్షులు ఎం.ప్రసాదరావు తెలిపారు. ఆదివారం మండలంలోని బెజ్జిపురంలోని వివేకానంద సదనంలోని యూత్‌క్లబ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. యూత్‌క్లబ్ ఆధ్వర్యాన ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలకార్మిక, బాల్య వివాహాల నిర్మూలనకు తమవంతు కృషి చేస్తున్నామన్నారు. మండలంలోని గురుగుబిల్లి, గుర్రాలపాలెం, పోతయ్యవలస గ్రామాల్లో మార్చి 31 నాటికి ఒడిఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. టైలరింగ్‌లో మహిళలకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో కలిశెట్టి నాగేశ్వరరావు, గంట్యాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాదరావు

'జన్మభూమి'లో ఇంటర్ విద్యార్థులు

పరీక్షలు సమీపిస్తుండడంతో ఆందోళనలో తల్లిదండ్రులు

ప్రజాశక్తి-టెక్కలి

తెలుగుదేశం ప్రభుత్వం మానసపుత్రిక అయిన జన్మభూమి గ్రామ సభల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రణాళికను రూపొందించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా జన్మభూమి-మా ఊరు గ్రామ సభల్లో ఈ సారి ఇంటర్మీడియట్ విద్యార్థులను భాగస్వామ్యం చేయడంతో విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ నెల రెండు నుంచి నిర్వహించనున్న జన్మభూమి గ్రామసభల్లో పలు ప్రభుత్వ, ప్రైయివేట్ కళాశాలలకు చెందిన విద్యార్థులు బృందాలుగా ఏర్పడి గ్రామసభల్లో హాజరుకావాలి. గ్రామసభ జరుగుతున్నంతసేపు విద్యార్థులు ఇంటింటా సర్వే నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలను వివరించాలి. ఇందుకు పర్యవేక్షకునిగా ఆయా కళాశాలలకు చెందిన సీనియర్ అధ్యాపకులను నోడల్ అధికారిగా నియమించాలని ఉన్నత స్థాయి అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేయడమే కాకుండా సోమవారం ఉత్తర్వులు కూడా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. కలెక్టర్ శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సంబంధిత కళాశాల యాజమాన్యాలకు మౌఖికంగా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

కాగా ఫిబ్రవరీ నెలాఖరులో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరగనున్న క్రమంలో పది రోజుల పాటు నిర్వహించే జన్మభూమి సభల్లో విద్యార్థులు పాల్గొనడం తర్వాత సంక్రాంతి సెలవుల దృష్ట్యా విద్యార్థులు చదువుకు దూరమవుతారన్నది అక్షర సత్యం. ఫిబ్రవరీ మెదటి వారంలోనే ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జన్మభూమి గ్రామ సభల్లో ఇంటర్ విద్యార్థులను భాగస్వామ్యం చేయడం పట్ల ప్రభుత్వ వైఖరిపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

అంగూరులో తాగునీటి సమస్య

సారవకోట: మండలంలోని అంగూరు గ్రామంలో తాగునీటి సమస్య వేధిస్తోంది. గతంలో ఈ గ్రామానికి అడ్డపనసలోని రక్షిత మంచి నీటి పథకం నుంచి అంగూరు గ్రామానికి పైపులైన్ల ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. అయితే రోడ్డుకి ఒకవైపుగా ఈ మార్గం గుండా ఒఎఫ్‌సి కోసం తాగునీరు అందించే పైపులైన్లను విరగొట్టేశారు. దీంతో రెండు రోజులుగా తాగునీరు అందక అంగూరు గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తాగునీటి పైపులైన్‌ను బాగు చేసి నీటిని అందించాలని కోరుతున్నారు.



కొత్తరేవులో ఇంకుడు గుంతలను పరిశీలిస్తున్న అధికారులు

ఇంకుడుగుంతల పరిశీలన

పోలాకి: మండలంలోని కొత్తరేవు పంచాయతీలో కొత్తరేవు, జోగంపేట, కొవిరిపేట, తదితర గ్రామాల్లో గతేడాది నిర్మించిన ఇంకుడు గుంతలను డిఆర్‌పి ఎం రామచంద్రరావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016-17లో జరిగిన పింఛన్ల పంపిణీ, విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ, ఇంకుడు గుంతల బిల్లులు, ఉపాధి బిల్లులు, వాటి పనితీరు, శ్మశానవాటిక నిర్మించిన పనులు తదితర అంశాలను పరిశీలిస్తామన్నారు. ఈ వివరాలను సేకరించి ఈనెల పది లోగా గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో విఎస్‌ఎ కె చంద్రశేఖర్, సీనియర్ మేట్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్ మార్పు

టెక్కలి: ఈ నెల రెండు నుంచి జరగనున్న జన్మభూమి-మా ఊరు గ్రామ సభల షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నాయని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ సీపాన శ్రీహరిహరరావు ఆదివారం విలేకరులకు తెలిపారు. 27 పంచాయతీల్లోనూ నిర్వహించే జన్మభూమి-మా ఊరు గ్రామ సభలకు రెండు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. రెండున తలగాం, తేలినీలాపురం, పెద్దరోకళ్ళపల్లి, పాతనౌపడ, మూడున బన్నువాడ, రావివలస, తొలుసూరుపల్లి, భగవాన్‌పురం, నాలుగున శాసనం, బూరగాం, గూడెం, ముఖలింగాపురం, ఐదున లింగాలవలస, పోలవరం, ఆరున రాధావల్లభాపురం, తిర్లంగి, ఏడున మేఘవరం, సీతాపురం, పరశురాంపురం, పెద్దసాన, ఎనిమిదిన చాకిపల్లి, అక్కవరం, తొమ్మిదిన బొప్పాయిపురం, కె.కొత్తూరు, పదిన నర్సింగపల్లి, అయోధ్యపురం, 11న టెక్కలి పంచాయతీల్లో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మేఘాలతో కలవరం

ప్రజాశక్తి- నందిగాం

మండలంలో ఆకాస్మాత్తుగా సంభవించిన మేఘాలతో రైతాంగం కలవరపడుతున్నారు.మండలంలోని రైతాంగం ఆదివారం ఆకాశం మేఘావృత్తమై ఉండడంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీబిజీగా గడిపారు. రైతులు ఆందోళనల నేపథ్యంలో చాలా చోట్ల హడావుడిగా వరి మోతలు జరగడం, మరికొన్ని చోట్లా నూర్పులు చేపట్టిన రైతులు మేఘం కమ్ముకోవడంతో ఆందోళన చెందుతున్నారు



పనుల్లో నిమగ్నమైన రైతులు

కార్మికుల సమ్మె విరమణ

ప్రజాశక్తి-టెక్కలి

టెక్కలి మేజర్ పంచాయితీ కార్యాలయంలో ఒప్పంద ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు ఆదివారం సమ్మె విరమించారు. శనివారం పంచాయతీ పరిధిలోని 38 మంది పారిశుధ్య కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. సర్పంచ్ బెహరా కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి వాణికుమారి బెహరా సిబ్బందితో ఆదివారం చర్చించారు. కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి కొంత కాలం గడువు కావాలని కోరారు. పారిశుధ్య కార్మికులకు సంక్రాంతిలోగా దుస్తులు అందించేందుకు ఒప్పందం చేసుకోగా, పంచాయతీ నిధులు మంజూరైన వెంటనే జీతాలు చెల్లించేందుకు హామీనిచ్చారు. దీంతో ఇరుపక్షాల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. నూతన సంవత్సరం, సంక్రాంతి ముందు పారిశుధ్య కార్మికులు మెరుపు సమ్మె చేయడం పంచాయతీ అభివృద్ధికి మంచిది కాదన్న అభిప్రాయంతో పంచాయతీ యంత్రాంగం కార్మికులతో సమీక్షించి ఒప్పందం చేసుకున్నారు. దీంతో సమ్మెను విరమిస్తున్నట్లు పారిశుధ్య కార్మికులు తెలిపారు.

నేడు టెక్కలిలో పార్కు ప్రారంభం

ప్రజాశక్తి- టెక్కలి

స్థానిక జాతీయ రహదారి పక్కన నిర్మించిన కీర్తిశేషులు కింజరాపు ఎర్రన్నాయుడు ఉద్యానవనాన్ని సోమవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు నూతన సంవత్సరం సందర్భంగా టెక్కలి ప్రజలకు అంకితం ఇవ్వనున్నారు. సుమారుగా రూ.90 లక్షల వ్యయంతో నిర్మాణం జరిగిన ఈ పార్కులో కీర్తిశేషులు ఎన్టీఆర్, కింజరాపు ఎర్రన్నాయుడు కాంస్య విగ్రహాలతో పాటు తెలుగుతల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పిల్లలకు ఆడుకోవడానికి వీలుగా కావాల్సిన ఏర్పాట్లు కూడా చేశారు. జాతీయ రహదారి పక్కనే విశాలంగా ఏర్పాటు చేసిన ఈ పార్కు జిల్లా ప్రజలకు తలమానికంగా నిలవనుంది. పార్కు పరిసరాల్లో రిసార్ట్సు ఏర్పాటు చేయడమే కాకుండా పర్యాటకులకు విశ్రాంతినిచ్చే సౌకర్యాలతో పాటు తినుబండారాలు, వర్తకం కూడా ఏర్పాటు చేస్తే ఆదాయ మార్గాలు పెరడవచ్చునని పలువురు భావిస్తున్నారు. వీటిని ఏర్పాటు చేస్తే ఆదాయంతో పాటు పర్యాటకులకు సౌకర్యాలు కల్పిస్తూ ఆదాయం చేకూరితే పార్కు నిర్వహణకు దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నా రు. ఏదిఏమైనా ప్రజలకు కానుకగా అందించే ఉద్యానవనం పట్ల స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.



ప్రారంభానికి సిద్ధమైన ఉద్యానవనం

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యం

సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణ

టెక్కలిలో పార్టీ నియోజకవర్గ మహాసభ

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి నియోజకవర్గంలో పలు సమస్యలు వెంటాడుతున్నా వాటిని పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ దుయ్యబట్టారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం టెక్కలి నియోజకవర్గ స్థాయి మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగ శ్రేయస్సుకు కట్టుబడి ఉన్నామని చెబుతున్న ప్రభుత్వం ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను ఎందుకు పూర్తి చేయలేకపోయిందని ప్రశ్నించారు. రైతాంగానికి అవసరమైన సాగునీరు అందించడంలో రిజర్వాయర్ల నిర్మాణంలో తాత్సారం చేస్తున్నారన్నారు. మదనగోపాల సాగరం ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్నా నేటివరకూ పనులు ఎందుకు పూర్తి కావడంలేదన్నారు. రెండో పంటకు కూడా రైతాంగానికి తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కార్మికశాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే రావివలస ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమ కార్మికులకు అన్యాయం జరిగిందన్నారు. అభివృద్ధి అంటే రోడ్లే కాదని ప్రజా సంక్షేమాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుంటే పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అనపాన షన్ముఖరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశం అనంతరం నియోజకవర్గ నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సమావేశంలో లండ వెంకటరావు, ఇల్లా కృష్ణంరాజు, తమిరె భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి

రక్షణలో వివక్ష

టెక్కలి: భారత రాష్ట్రపతి రాజ్యాంగ పరిరక్షకులు రామ్‌నాద్ కోవింద్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించడంలో విఫలం చెందడమే కాక వివక్షత చూపించడం దళితుల మనోభావాలను దెబ్బతీయడమేనని దళిత మహాసభ జిల్లా శాఖ అధ్యక్షులు బోకర నారాయణరావు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో విమర్శించారు. విజయవాడలో రాష్ట్రపతి కుటుంబ సభ్యుల పర్యటన సందర్భంగా భవానీ ద్వీపానికి చేరుకునే క్రమంలో అనుమతి లేని బోట్‌లో ప్రోటోకాల్ నిబంధనలను పాటించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇటీవల కృష్ణా నదిలో బోటు ప్రమాదంలో మృతి చెందిన ఘటనపై నేటివరకూ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని భాద్యులపై చర్యలు తీసుకోకపోవడంలో గల ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వివక్షా పూరితంగా వ్యవహరించారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సంజాయిషీ ఇవ్వాలని నారాయణరావు డిమాండ్ చేశారు.

'జన్మభూమి' షెడ్యూల్ విడుదల

పోలాకి: జన్మభూమి మా ఊరు కార్యక్రమం షెడ్యూల్‌ను ఎంపిడిఒ అలివేలుమంగమ్మ విడుదల చేశారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపిడిఒ బృందం ఒక చోట, తహశీల్దార్ బృందం వేర్వేరుగా జన్మభూమిలో పాల్గొంటాయన్నారు. ఈ బృందాలు రోజుకి నాలుగు పంచాయతీల చొప్పున పరిశీలిస్తాయన్నారు. రెండున బెలమర, పాలవలస, డిఎల్‌పురం, ప్రియాగ్రహారం, గుల్లవానిపేట, మూడున ఈదులవలస, కెవిపాడు, రాళ్లపాడు, తలసముద్రం, నాలుగున బొద్దాం, రెహమాన్‌పురం, కోడూరు, గుప్పిడిపేట, ఐదున జడూరు, పిరువాడ, గాతలవలస, సుసరాం, ఆరున చీడివలస, వనితమండలం, దీర్ఘాశి, మబగాం, ఎనిమిదిన చల్లాయివలస, మగతాపాడు, అంపలాం, గొల్లలవలస, తొమ్మిదిన పల్లిపేట, కొత్తరేవు, గంగివలస, ఉరజాం, పదిన పోలాకి, డోల, ఎస్‌ఎల్‌పురం పంచాయతీల్లో నిర్వహిస్తామన్నారు.

'జన్మభూమి'ని విజయవంతం చేయండి'

సారవకోట: జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ జగదీశ్వరరావుకోరారు. ఆదివారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించాలని ఉద్యోగులకు సూచించారు. సంక్షేమ పథకాలు అమలవుతున్నాయా లేదా కనుగోవాలనీ, వాటిని అమలు చేస్లేలా అర్జీలను స్వీకరించాలన్నారు.

పుస్తకాలు పంపిణీ

పోలాకి: ఇటీవల వెలుగు ద్వారా నియామకమైన సాధికార మిత్రలకు జన్మభూమి వివరాలతో కూడిన పుస్తకాలను ఆదివారం వెలుగు కార్యాలయంలో ఎపిఎం శ్రీనివాసబాబ అందజేశారు. అనంతరం సాధికారమిత్రలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం మాట్లాడుతూ అందజేసిన పుస్తకాల్లో మహిళా సంఘాల అభివృద్ధి కార్యక్రమాలు పొందుపరిచి ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ అధ్యక్షులు పి సంతోషి, పంచాయతీ కార్యదర్శి రాజులమ్మ, వెలుగు సిసిలు శాంతికుమారి, లక్ష్మీరాజ్యం, గోవింద్ పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఖరారు



సభాస్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురంలో ఈ నెల 4న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటన ఖరారైందని కలెక్టర్ ధనంజయరెడ్డి, ఎస్‌పి త్రివిక్రమవర్మ తెలిపారు. ఆదివారం సురంగిరాజా క్రీడా మైదానాన్ని కలెక్టర్, ఎస్‌పి ఎమ్మెల్యే బెందాళం అశోక్, టెక్కలి ఆర్‌డిఒ వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఎ పిడి కిశోర్ పరిశీలించారు. ముందుగా కంచిలిలో స్థల పరిశీలన చేసిన అనంతరం ఇచ్ఛాపురం సురంగి రాజా మైదానాన్ని పరిశీలించారు. సభకు కళాశాల మైదానం అన్ని విధాలుగా బాగుంటుందని, ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సూచించారు. జ్ఞానభారతి విద్యాసంస్థలో ఉన్న హెలీప్యాడ్‌ను పరిశీలించారు. ఇక్కడ నుంచి సభాస్థలికి సిఎం చేరుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిసింది. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు.

ఏదిఏమైనా 4న సిఎం పర్యటన ఖరారయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మైదానాలు పరిశీలించిన అనంతరం రెవెన్యూ అతిథిగృహంలో అధికారులు చర్చలు జరిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ లవరాజు, డిఎస్‌పి రాఘవ, ఆర్అండ్‌బి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురువులే సమాజ నిర్దేశకులు

ఎమ్మెల్యే శివాజీ



రాజగోపాలరావు దంపతులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి - పలాస

గురువులే సమాజ నిర్దేశకులని, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే అదృష్టం ఉపాధ్యాయులకే లభిస్తుందని ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపల్ ఎం.రాజగోపాలరావు ఉద్యోగవిరమణ సందర్భంగా ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ రాజగోపాలరావు సేవలు విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆలోచనలు విస్తరించుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి రాజగోపాలరావు సలహాలు, సూచనలు అందించాలని, భవిష్యత్‌లో మరింత గుర్తింపు పొందాలన్నారు. మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ రాజగోపాలరావు గురువు అనే పదానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. వేలాది మంది విద్యార్థులకు విద్యనందించి, ప్రయోజకులను చేసే అవకాశం ఉపాధ్యాయులకే ఉందన్నారు. చిత్తశుద్ధి, అంకితభావం, వృత్తిధర్మం పాటించినవారికి గుర్తింపు లభిస్తుందన్నారు. ఆయన శేష జీవితం సామాజిక సేవకు అంకితం కావాలన్నారు. సన్మాన గ్రహీత రాజగోపాలరావు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకే ఉందన్నారు. తాను విద్యార్థుల పక్షపాతి అని, వారు ఉండడం వల్లే తనలాంటి వారు ఉన్నారన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదని, సామాజిక బాధ్యతన్నారు. తన తల్లిదండ్రులు, గురువులు వల్లే ఈ స్థాయికి ఎదిగానన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సభలో మున్సిపల్ మాజీ చైర్మన్ వజ్జ బాబూరావు, నారాయణదొర కళాశాల డైరెక్టర్ హెచ్.వెంకటరావుదొర, ఆంధ్రా భవన్ స్పెషల్ కమిషనర్ ఎం.రామారావు, డాక్టర్ జీవితేశ్వరరావు, ఎన్.వి.నాయుడు, రిటైర్డ్ సెట్‌శ్రీ సిఇఒ ఎస్.మోహనరావు, ఆర్‌ఐఒ వరప్రసాదరావు, రిటైర్డ్ డివిఇఒ ఎం.ఎన్.భట్లు, అధ్యాపకులు సిహెచ్.శరత్‌బాబు, కె.మధుబాబు, హెచ్.రామ్మోహన్‌దొర, పలాస డివిజన్‌లోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, పలాస, కాశీబుగ్గ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

మున్సిపల్ చైర్మన్ పూర్ణచంద్రరావు

ప్రజాశక్తి-పలాస



పూర్ణచంద్రరావు

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు అన్నారు. గత నాలుగేళ్లలో అన్ని వార్డుల్లోనూ పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆదివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. నిరంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.1.10 కోట్లు, రహదారుల అభివృద్ధికి రూ.4.25 కోట్లు, మురుగునీటి కాలువల ఏర్పాటుకు రూ.3.4 కోట్లు వ్యచ్చించామన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.41.25 కోట్లు రుణం అందించామన్నారు. శాశ్వత మంచినీటి పథకం ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామన్నారు. ఇందుకోసం పలాస మండలంలో రేగులపాడు వద్ద ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు. 2017లో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.రెండు కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.56 లక్షలతో పాత జాతీయరహదారి నుంచి ఎంపిడిఒ కార్యాలయం మీదుగా శ్రీలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ వరకు రోడ్డు పనులు చేట్టామన్నారు. ఎస్‌ఎఫ్‌సి నిధులు రూ.50 లక్షలతో కె.టి.రోడ్డు అభివృద్ధి పనులు, రూ.40 లక్షలతో ఫుట్‌పాత్ పనులు చేపట్టనున్నామన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చామన్నారు. ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం మున్సిపల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

'మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేర్చాలి'

ప్రజాశక్తి-పలాస

రాష్ట్ర, జిల్లా స్థాయి మత్స్యకార ఎస్‌టి సాధన సమితి పిలుపు మేరకు మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేర్పించాలని కోరుతూ ఆదివారం 13వ వార్డు ల్యాబర్ కాలనీలో మండల మత్స్యకార, ఎస్‌టి సాధన కమిటీ కార్యాచరణ సమావేశం నిర్వహించారు. గుణుపల్లి, ఒంకులూరు, మెట్టూరు, అక్కుపల్లి, డోకులపాడు, మంచినీళ్లపేట తదితర గ్రామాల నుంచి మత్స్యకార నాయకులు హాజరైన పలువురు సూచనలు, సలహాలు చేశారు. విద్య, ఆర్థిక, రాజకీయంగా మత్స్యకారులు వెనుకబడి ఉన్నారని, మత్స్యకారుల దీనస్థితిలో దృష్టిలో ఉంచుకుని ఎస్‌టి జాబితాలో చేర్పించాలన్నారు. మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేర్పించేవరకూ పోరాటాలు చేస్తామని తీర్మానాలు చేశారు. జన్మభూమి కార్యక్రమాల్లో ఎస్‌టి సాధనకై వినతిపత్రాలు అందించనున్నామన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు దృష్టికి తమ డిమాండ్‌ను తీసుకెళ్తామని, ప్రతి మండలంలోనూ రిలే నిరాహారదీక్షలు చేపడతామన్నారు. రైల్ రోకో, హైవే, కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం ఐఎఫ్‌డిఎ ఇంటిగ్రేటర్ ఫెడరేషన్ డెవలప్‌మెంట్ అథారిటీగా గుర్తించాలని తీర్మానం చేశారు. సమావేశాన్ని మత్స్యకార సంఘం జిల్లా నాయకులు మైలపల్లి లక్ష్ముడు, పలాస నియోజకవర్గ వైసిపి కన్వీనర్ ఎస్.అప్పలరాజు, సిపిఎం నాయకులు



నినాదాలు చేస్తున్న మత్స్యకార నాయకులు

ఎన్.గణపతి, వైసిపి నాయకులు దువ్వాడ శ్రీకాంత్ సందర్శించి సంఘీభావం తెలిపారు. సమావేశంలో మత్స్యకార నాయకులు టి.లక్ష్మినారాయణ, కె.సింహాచలం, ఎల్.దానేష్, పలాస సాధన కమిటీ నాయకులు అంబటి ఆనందరావు, పల్లేటి రాజారావు, కె.కాళిదాసు, డి.నరహరి, ఎస్.శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న అధ్యాపక సిబ్బంది

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్.తులసీదాసురెడ్డి తన కుమార్తె చాట్ల మహేశ్వరిరెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం నిరుపేదలు, ఆస్పత్రిలోని రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి ఏడాదీ తన కుమార్తె జన్మదినం సందర్భంగా అన్నదానం, ప్రజా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తులసీదాసురెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల అధ్యాపక సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కళకళలాడిన కవిటి బీచ్

కవిటి: మండలంలోని పుక్కళ్లపాలెం సముద్రతీరం ఆదివారం సందర్శకులతో కళకళలాడింది. కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి మండలాల నుంచి అధికసంఖ్యలో ప్రజలు సముద్రతీరానికి చేరుకుని ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. యువత నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.

'శిష్టకరణాల సంక్షేమానికి కృషి'

ప్రజాశక్తి - పలాస

శిష్టకరణాల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఆ సంఘం అధ్యక్షులు భవానీ శంకర్ అన్నారు. ఆదివారం బిఇటి స్కూల్ ఆవరణలో శిష్టకరణ సంఘం ఆధ్వర్యాన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తామని, నిరుపేద కుటుంబాలకు సంఘం తరుపున ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు శివాజీ పట్నాయిక్, నాగేశ్వరరావు, ఎ.మధుసూదనరావు, మహంతి విజయకుమార్, సిహెచ్.విజయకుమార్, ఎస్.భాస్కరరావు, ఎస్.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'కి సిద్ధం కావాలి

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

మండలంలో ఈ నెల 2వ తేదీ నుంచి జరగనున్న జన్మభూమి-మా ఊరుకు అధికారులు సిద్ధం కావాలని మండల పరిషత్తు ప్రత్యేకాధికారి లవరాజు అన్నారు. ఆదివారం ఎంపిడిఒ కార్యాలయంలో జన్మభూమిపై సమీక్షించారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో జరగనున్న జన్మభూమి-మాఊరు గ్రామసభలు విజయవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సభలు దృష్టికి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఎంపిపి డి.ఢిల్లీరావు, ఎంపిడిఒ సత్యం, డిప్యూటీ తహశీల్దార్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

మందస: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మందస మండల ప్రత్యేకాధికారి కూర్మారావు అన్నారు. ఆదివారం ఎంపిడిఒ కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులు, పింఛన్లు జన్మభూమి కార్యక్రమం ద్వారా అందించాలన్నారు. సభలకు వచ్చిన వినతులు తీసుకుని అప్‌గ్రేడ్ చేయాలన్నారు. సమావేశానికి పలువురు అధికారులు గైర్హాజరవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాలు తీసుకుని విధులకు గైర్హాజరైతే ఎలా అని ప్రశ్నించారు. సమావేశంలో ఎంపిడిఒ పి.చంద్రకుమారి, తహశీల్దార్ ఎస్.వి.శ్యామసుందరరావు, ఆర్‌ఐలు అమరనాథ్, సునంద, సూపరింటెండెంట్ మోహనరావు పట్నాయిక్, మండలస్థాయి అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ-తరం మారుతోంది

ప్రజాశక్తి - మందస

టెక్నాలజీ కొత్తపుంతలు తొక్కుతున్న నేటి తరుణంలో మనిషి ఆలోచనలూ మారుతున్నాయి. అవసరాలూ మారుతున్నాయి. నిన్న, మొన్నటి వరకు కొత్త ఏడాది వస్తే అదో పండుగ, వారం పది రోజుల ముందుగానే స్నేహితులకు, శ్రేయోభిలాషులకు గ్రీటింగ్స్ పంపాలి. కొత్తరకాలు, డిజైన్ కార్డుల కోసం వెతుకులాట, భద్రంగా చేరాయో, లేదో కూడా తెలియని సందిగ్ధం. ఏడాది పొడవునా డైరీ రాసుకునేందుకు అనుకూలమైన డైరీని వెతకాలి. ఇప్పుడు ఆ అవసరంలేనే లేదు. ఇంట్లోనే కూర్చుని మనస్సుకు వచ్చిన గ్రీటింగ్స్‌ను ఎంపిక చేసుకోవచ్చు. డైరీలు కూడా.. ఎలా కావాలంటే అది అలా 'క్లిక్' పాటు దూరంలోనే అందుబాటులోకి వచ్చాయి. ఇంటర్నెట్ మహిమ అంతరంగాన్ని మార్చేసింది.



ఈ- గ్రీటింగ్స్‌దే హవా

గ్రీటింగ్ కార్డులతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే రోజులు పోయాయి. ఇప్పుడంతా ఈ- గ్రీటింగ్స్‌దే హవా కనిపిస్తోంది. ముఖ్యంగా యువత తమ అభిరుచులు, ఆలోచనలకు అద్దంపట్టే అద్భుత గ్రీటింగ్స్‌ను ఇప్పుడు ఈ-గ్రీటింగ్ రూపంలోనే పంపుతున్నారు. ఈ గ్రీటింగ్స్‌కు వాట్స్‌యాప్ , ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటివి కీలక పాత్ర పోషిస్తున్నాయి.

అంతా ఈ- డైరీలే

దైనందిన జీవితంలో ఏ రోజుకారోజు తమ అనుభవాల్ని, అభిప్రాయాల్ని నిక్షిప్తంగా భద్రపరుచుకునే అద్భుతమైన ఆయుధం. డైరీ వేరొకరు చూస్తారనో, లేదా పాడవుతుందనో, చెదలు పట్టేస్తాయనో భయం అవసరం లేదు. ఇంటర్నెట్‌లో రక్షణ సౌలభ్యంతో కూడిన డైరీని ప్రారంభించుకుంటే తమకు తెలిసిన భాషలో నిత్యం రాసుకోవచ్చు. ఈ-డైరీలో అయితే భవిష్యత్తులో నిర్దేశించుకోవాల్సిన లక్ష్యాలను నిర్ణీత సమయానికి గుర్తు చేసుకునేలా కూడా పొందుపర్చుకోవచ్చు. దీర్ఘకాలిక ప్రయోజనాలు కూడా గుర్తు చేసుకునే అవకాశమూ ఉంది. జిల్లాలో గత ఏడాదితో పోల్చి చూస్తే ఈ ఏడాది ఈ-గ్రీటింగ్స్‌పైనే ఎక్కువ మంది ఆధారపడుతున్నారు. శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇటీవల కాలంలో ఆండ్రాయిడ్ మొబైల్స్ వాడకం విపరీతంగా పెరిగింది. దీంతో క్షణాల్లోనే గ్రీటింగ్స్‌ను పంపించుకునేందుకు యువత సన్నద్ధం అవుతోంది. ఈ-డైరీ వినియోగం తక్కువగా ఉన్నప్పటికీ ఇప్పుడిప్పుడే దీన్ని సమర్ధవంతంగా వినియోగించుకునే దిశగా యువత, ఉద్యోగులు అడుగులు వేస్తున్నారు.

వ్యాపారంపై ప్రభావం

ఈ-డైరీ, ఈ-గ్రీటింగ్స్ ప్రభావానికి సాధారణ గ్రీటింగ్ కార్డుల అమ్మకం తగ్గుముఖం పట్టిందని చెప్పొచ్చు. ప్రస్తుతం సాధారణ గ్రీటింగ్స్‌ను హైస్కూల్ స్థాయి వరకు చిన్నారులు మాత్రమే ఉపయోగిస్తున్నారు.. ఇక డైరీలు విషయానికి వచ్చేసరికి మునుపటి మాదిరిగా కాకుండా ఇప్పుడు డైరీల వాడకం కూడా బాగా తగ్గింది. దీంతో డైరీలు అమ్మే వ్యాపారులకు మాత్రం ఇది చేదు కబురే. ఈ ఏడాది ఈ-గ్రీటింగ్స్ ప్రభావం జిల్లాలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఏడు ఏ దుకాణంలో కూడా అమ్మకాలు కానరావడం లేదు. వ్యాపార విద్యా, సంస్థలతో పాటు పలు ప్రయివేటు రంగ సంస్థలు తమ వినియోగదారుల కోసం కొత్త సంవత్సరం కారణంగా అనేక గ్రీటింగ్స్ తో పాటు క్యాలెండర్‌ను కూడా ప్రింట్ చేయించేవారు. కానీ ఇప్పుడు అలాంటివి అన్నీ చాలావరకు తగ్గుముఖం పట్టాయి. ఈ-గ్రీటింగ్స్ ద్వారా ప్రతి ఒక్కరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.



2018 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ మండలంలోని రట్టి బీచ్ తీరంలో పెద్దకేశుపురం గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి మడియా ప్రశాంత్ రూపొందించిన సైకత శిల్పం చూపరులను ఆకట్టుకుంటోంది. ఆదివారం బీచ్‌కు వచ్చిన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.
-ప్రజాశక్తి, మందస